అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :03 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ శుక్రవారం- 05 - సెప్టెంబర్- 2025

## ఆఫ్ఘనిస్థాన్ లో భూకంప విలయం... 2,217కి చేరిన మృతుల సంఖ్య

ఆఫ్ఘనిస్థాన్‌లో భారీ భూకంపం.. 2,200 దాటిన మృతులు

దాదాపు 4,000 మందికి తీవ్ర గాయాలు

కొనసాగుతున్న సహాయక చర్యలు.. అడ్డంకిగా మారిన కొండ ప్రాంతాలు

మళ్లీ మళ్లీ కంపిస్తున్న భూమి.. ప్రజల్లో భయాందోళనలు

21 టన్నుల సహాయ సామగ్రితో ఆదుకున్న భారత్

మట్టి ఇళ్ల కింద చిక్కుకుపోయిన వందలాది కుటుంబాలు



ఆఫ్ఘనిస్థాన్‌లో సంభవించిన భారీ భూకంపం పెను విషాదాన్ని మిగిల్చింది. దేశ తూర్పు ప్రాంతాన్ని కుదిపేసిన ఈ ప్రకృతి విపత్తులో మరణించిన వారి సంఖ్య 2,200 దాటింది. మరో 4,000 మంది ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. పాకిస్థాన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న కునార్ ప్రావిన్స్‌లో మిగతా..2లో

## శ్లాబుల మార్పుతో రైతులకు మేలు

ఆస్పత్రి ఖర్చులూ తగ్గుతాయ్- హోటల్ బిల్లులో 7 శాతం రిలీఫ్!

జీఎస్?టీ స్లాబ్‌ల మార్పుతో భారతీయులకు భారీ ఆదా-

పర్యాటకానికి ఊతమిచ్చేలా హోటల్ గదుల రేట్లు డౌన్-

తగ్గనున్న నిత్యావసరాల రేట్లు, సామాన్యులకు ఇక సేవింగ్స్




ఢిల్లీ : అమెరికా సుంకాల బాదుడుతో భారత్ వస్తు,సేవల ఎగుమతులు గణనీయంగా తగ్గిపోయాయి. ఈ నష్టాన్ని కవర్ చేసుకునేందుకు దేశంలో వస్తు, సేవల వినియోగాన్ని పెంచాలని కేంద్రంలోని మోదీ సర్కారు నిర్ణయించింది. ఇందులో భాగంగానే బుధవారం (సెప్టెంబరు 3న) జరిగిన 56వ జీఎస్?టీ కౌన్సిల్ సమావేశంలో వస్తు,సేవల పన్ను సంస్కరణలపై మిగతా..2లో

## కన్న తల్లినే సరిగ్గా పట్టించుకోని సైకో..




- ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీలో నాలుగు స్లాబ్‌లను రెండుకు కుదించి నిత్యావసరాల ధరలు తగ్గించడం చారిత్రాత్మక సంస్కరణ అని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు.
- సరళమైన వృద్ధి, ఆధారిత పన్ను విధానం ఒక నిర్ణయాత్మక అడుగును సూచిస్తోందని తెలిపారు.
- ఈ మైలురాయి సంస్కరణలు చేపట్టిన ప్రధానమంత్రి నరేంద్రమోదీని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని లోకేష్ పేర్కొన్నారు.

## రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్స
## యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం

సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

రాష్ట్రంలో పౌరులందరికీ ఆరోగ్య బీమా కల్పిస్తూ కేబినెట్ కీలక నిర్ణయం




అమరావతి : రాష్ట్రంలో యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆయుష్మాన్ భారత్-ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద రాష్ట్రంలో పౌరులందరికీ ఆరోగ్య బీమా కల్పిస్తూ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఏడాదిలో ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షల వరకూ ఉచిత చికిత్సలు అందేలా కొత్త విధానానికి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ పాలసీ అమలు అయ్యేలా నిర్ణయించింది. ఈ విధానం ద్వారా రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమాను అందించేలా ప్రభుత్వ కార్యాచరణ రూపొందించనుంది. 2493 నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు పొందేలా ఎన్టీఆర్ వైద్య సేవ హైబ్రిడ్ విధానం అమలు చేయనున్నారు. మొత్తం 3257 చికిత్సలను హైబ్రిడ్ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించనుంది. కేవలం ఆరు గంటల్లోనే వైద్య చికిత్సలకు అనుమతులు ఇచ్చేలా ప్రీ ఆథరైజేషన్ మేనేజ్?మెంట్?ను రూపొందించారు. 2.5 లక్షల లోపు వైద్య చికిత్సల క్లెయిములు ఇన్సూరెన్సు కంపెనీల పరిధిలోకి వచ్చేలా కొత్త విధానానికి ఆమోదం తెలిపారు. 2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ వ్యయాన్ని ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ భరించనుంది.

## త్వరలోనే ఏపీకి మరో వందే భారత్ రైలు
## కేంద్ర సహాయమంత్రి శ్రీనివాసవర్మ




- నరసాపురం నుంచి చెన్నైకి వందే భారత్ రైలు
- శుభవార్త చెప్పిన కేంద్ర సహాయమంత్రి శ్రీనివాసవర్మ
- నరసాపురం అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడి

అమరావతి : ఏపీకి మరో వందే భారత్ రైలు వస్తోందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ వెల్లడించారు. త్వరలోనే నరసాపురం నుంచి చెన్నైకి వందే భారత్ రైలును ప్రారంభించనున్నట్లు ఆయన ప్రకటించారు. దీంతోపాటు నరసాపురం-అరుణాచలం ఎక్స్‌ప్రెస్ సేవలను కూడా క్రమబద్ధీకరించనున్నట్లు హామీ ఇచ్చారు.

## జీఎస్టీ ప్రయోజనం బదిలీ చేయాలని కేంద్రమంత్రి కీలక సూచన




- జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాన్ని పూర్తిగా వినియోగదారులకే అందించాలి
- పారిశ్రామిక వర్గాలకు కేంద్ర మంత్రి పియూష్ గోయల్ కీలక విజ్ఞప్తి
- ధరలు తగ్గితే డిమాండ్ పెరిగి ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుందని వెల్లడి
- ప్రధాని మోదీ దేశానికిచ్చిన 'పండగ కానుక'గా అభివర్ణన
- భారత్‌లో తయారైన ఉత్పత్తులనే ప్రోత్సహించాలని పరిశ్రమలకు సూచన

## 8ఏళ్ల తర్వాత మోదీ సర్కార్ తన తప్పును తెలుసుకుంది

జీఎస్‌టీ సంస్కరణలపై స్పందించిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే- మాజీ ఆర్థిక శాఖ మంత్రి చిదంబరం




ఢిల్లీ : జీఎస్‌టీ సంస్కరణల్లో భాగంగా శ్లాబ్‌ల రేట్లను నాలుగు నుంచి రెండుకు తగ్గించటాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పి చిదంబరం స్వాగతించారు. కానీ, ప్రభుత్వం ఈ తప్పును తెలుసుకోవడానికి ఎనిమిది సంవత్సరాలు పట్టిందని విమర్శించారు. అధిక పన్ను రేట్ల వల్ల ఎనిమిదేళ్లుగా పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. కానీ తాజా సంస్కరణలతో వారికి ఉపశమనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. మరోవైపు వన్ నేషన్-వన్ ట్యాక్స్‌ను వన్ నేషన్-నైన్ ట్యాక్స్‌గా మోదీ సర్కార్ మార్చిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. జీఎస్?టీ ఎప్పుడూ 'గుడ్? అండ్? సింపుల్? ట్యాక్స్'?లా ఉండాలని చిదంబరం అన్నారు. జీఎస్?టీ హేతుబద్ధీకరణ, రేట్లు తగ్గించడాన్ని స్వాగతిస్తున్నాం. కానీ నిర్ణయం తీసుకోవడానికి ఎనిమిదేళ్లు పట్టడం చాలా ఆలస్యమే అని పేర్కొన్నారు. ఎనిమిదేళ్ల క్రితం ఈ చట్టం అమలు చేసినపుడు, అది తప్పు, అటువంటి పన్నును విధించకూడదని

## మా బంధం దౌత్యానికి మించినది
## సింగపూర్‌పై మోదీ కీలక వ్యాఖ్యలు

- ఏఐ, గ్రీన్ షిప్పింగ్ వంటి భవిష్యత్ రంగాల్లో సహకారం
- చెన్నైలో సింగపూర్ సహకారంతో నైపుణ్యాభివృద్ధి కేంద్రం
- వాణిజ్య ఒప్పందాల సమీక్షకు ఇరు దేశాల నిర్ణయం
- యూపీఐ-పేనౌ అనుసంధానంలో చేరిన మరో 13 భారత బ్యాంకులు



ఢిల్లీ : భారత్, సింగపూర్ మధ్య సంబంధాలు కేవలం దౌత్యపరమైన అంశాలకే పరిమితం కాదని, ఇరు దేశాల భాగస్వామ్యం సాంప్రదాయ రంగాలను దాటి అత్యాధునిక సాంకేతిక రంగాల వైపు శరవేగంగా విస్తరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో కలిసి మిగతా..2లో

## తెలంగాణలో మూడురోజులు వర్షాలు.. ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ..!




రాబోయే 24గంటల్లో తూర్పు మధ్యప్రదేశ్ మీదుగా పశ్చియ వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని పేర్కొంది.

తెలంగాణలో పలుచోట్ల రాగల మూడురోజులు అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర ఛత్తీస్‌గఢ్ వద్ద కేంద్రీకృతమైన అల్పపీడనం పశ్చియ వాయువ్య దిశగా కదులుతూ తూర్పు మధ్య ప్రదేశ్ వరకు వ్యాపించిందని.. అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని.. ఎత్తుకు వెళ్లేకొద్దీ నైరుతి దిశగా వంగి ఉందని తెలిపింది. రాబోయే 24గంటల్లో తూర్పు మధ్యప్రదేశ్ మీదుగా పశ్చియ వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని పేర్కొంది.

## కామారెడ్డి జిల్లాలో సీఎం పర్యటన
## భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలన

వరదలకు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన సీఎం

- కామారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- బ్రిడ్జి పరిస్థితిపై ఏర్పాటు చేసిన పోటో ఎగ్జిబిషన్?ను సందర్శించిన ముఖ్యమంత్రి




అమరావలి : వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద కామారెడ్డిలో వచ్చిందని సీఎం రేవంత్? రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మదన్?మోహన్? ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చూశారని అన్నారు. కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు తోడుగా ఉండాలని నేతలకు ముఖ్యమంత్రి సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కామారెడ్డి జిల్లాలో దెబ్బతిన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్? రెడ్డి పర్యటించారు. లింగంపేట మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రస్తుత పరిస్థితిపై ఆరా తీశారు.

## మేం హామీని నిలబెట్టుకున్నాం




- భూ సమస్యలపై తెలంగాణ ప్రజానీకానికి, రైతాంగానికి మరింత మెరుగైన సేవలందించడానికి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు.
- ఈ నెల 5న శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సాయంత్రం 4 గంటలకు జీపీవోలకు హైటెక్స్‌లో నియామక పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు.

మొదటి పేజి తరువాయి

## మా బంధం దౌత్యానికి మించినది : సింగపూర్‌పై మోదీ కీలక వ్యాఖ్యలు

గురువారం న్యూఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు పరస్పర ప్రయోజనాలే లక్ష్యంగా, శాంతి, శ్రేయస్సు అనే ఉమ్మడి దార్శనికతతో ముందుకు సాగుతున్నాయని మోదీ అన్నారు. సింగపూర్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత లారెన్స్ వాంగ్ భారత్‌లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 60 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఈ పర్యటనకు మరింత ప్రాధాన్యత లభించింది. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, "భారత్ 'యాక్ట్ ఈస్ట్' విధానంలో సింగపూర్ ఒక కీలకమైన స్తంభం లాంటిది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం ఆసియాన్‌తో కలిసి పనిచేయడం కొనసాగిస్తాం" అని పేర్కొన్నారు. భవిష్యత్ భాగస్వామ్యం కోసం ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు ప్రధాని వెల్లడించారు. ఇకపై సహకారం అధునాతన తయారీ, గ్రీన్ షిప్పింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ, పట్టణ నీటి నిర్వహణ వంటి నూతన రంగాలకు విస్తరిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా సింగపూర్ సహకారంతో చెన్నైలో 'నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ స్కిల్లింగ్' ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కేంద్రం ద్వారా అధునాతన తయారీ రంగంలో అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను తీర్చిదిద్దుతామని వివరించారు. డిజిటల్ కనెక్టివిటీలో భాగంగా ఇప్పటికే విజయవంతమైన యూపీఐ-పేనౌ అనుసంధానంలో కొత్తగా మరో 13 భారతీయ బ్యాంకులు చేరినట్లు మోదీ తెలిపారు. ద్వైపాక్షిక సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందంతో పాటు, ఆసియాన్‌తో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కూడా నిర్దీత సమయంలో సమీక్షించాలని ఇరు దేశాలు నిర్ణయించాయని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ ఇరు దేశాల స్టాక్ మార్కెట్లను కలుపుతూ ఒక వారధిగా నిలుస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఆగ్నేయాసియాలో సింగపూర్ భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అని, రక్షణ సంబంధాలు కూడా రోజురోజుకు బలపడుతున్నాయని ఆయన గుర్తు చేశారు.

## 8ఏళ్ల తర్వాత మోదీ సర్కార్ తన తప్పును తెలుసుకుంది

జీఎస్?టీ సంస్కరణలపై స్పందించిన కాంగ్రెస్? జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే- మాజీ ఆర్థిక శాఖ మంత్రి చిదంబరం

తాము, అప్పటి ప్రధాన ఆర్థిక సలహాదారు అరవింద్? సుబ్రమణియన్? సలహా ఇచ్చామని తెలిపారు. 2017లో భారత్?లో ప్రవేశ పెట్టిన జీఎస్?టీ లోపాల గురించి కాంగ్రెస్? చేసిన విజ్ఞప్తిని మోదీ సర్కారు పట్టించుకోలేదని విమర్శించారు.

గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడే వ్యతిరేకించాం : ఖర్గే

జీఎస్?టీని సరళీకరించాలని పదేళ్లుగా తాము డిమాండ్ చేస్తున్నట్లు మల్లికార్జున ఖర్గే తెలిపారు. గుజరాత్ సీఎంగా ఉన్నప్పుడు ప్రధాని మోదీ జీఎస్?టీని తీవ్రంగా వ్యతిరేకించారని ఆయన చెప్పారు. ఇప్పుడు అదే బీజేపీ ప్రభుత్వం రికార్డ్ స్థాయిలో జీఎస్?టీ వసూలు చేస్తోందని ఖర్గే ఆరోపించారు. సామాన్యుల నుంచి అధికపన్నులు వసూలు చేస్తూ దాన్ని గొప్ప పనిగా చెప్పుకుంటోందన్నారు. వ్యవసాయ రంగానికి చెందిన 36వస్తువులపై పన్ను విధించటం దేశచరిత్రలో ఇదే మొదటిసారి అని ఖర్గే దుయ్యబట్టారు. దేశంలో జీఎస్?టీ వసూళ్లలో మూడింట రెండోవంతులు మధ్యతరగతి వర్గాల నుంచే వస్తున్నాయని, బిలయనీర్లు కేవలం మూడు శాతం మాత్రమే చెల్లిస్తున్నారని ఖర్గే పేర్కొన్నారు. పాలు, పెరుగు, పిండి, ధాన్యాలు, పెన్సిళ్లు, పుస్తకాలు, ఆసుపత్రి ఖర్చులు- ఇలాంటి రోజువారి వస్తువులపై మోదీ ప్రభుత్వం జీఎస్?టీ పన్ను విధించిందని తెలిపారు. అందుకే తాము బీజేపీ జీఎస్?టీకు 'గబ్బర్?సింగ్? టాక్స్'గా పేరు పెట్టామని తెలిపారు. 2019 -2024 లోక్?సభ ఎన్నికల మ్యానిఫెస్టోల్లో కాంగ్రెస్? పార్టీ జీఎస్?టీ సంస్కరణలను డిమాండ్? చేసిందని గుర్తుచేసుకున్నారు. 2011లో ఆర్థిక మంత్రి ప్రణబ్? ముఖర్జీ తీసుకువచ్చిన జీఎస్?టీ బిల్లును బీజేపీ వ్యతిరేకించిందని ఆయన ఆరోపించారు. మరోపక్క జీఎస్?టీ సంస్కరణల్లో భాగంగా శ్లాబ్‌ల రేట్లను నాలుగు నుంచి రెండుకు తగ్గించటాన్ని కాంగ్రెస్ 1.5 జీఎస్టీగా అభివర్ణించింది. నిజమైన 2.0జీఎస్?టీ కోసం ఎదురుచూపులు కొనసాగుతాయని పేర్కొంది. శ్లాబ్‌ల తగ్గింపు వల్ల రాష్ట్రాలు కోల్పోయే ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని 2024-25 ఆర్థిక సంవత్సరాన్ని బేస్‌గా తీసుకొని ఐదేళ్లపాటు పరిహారం చెల్లించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.

## కామారెడ్డి జిల్లాలో సీఎం పర్యటన - భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలన

వరదలకు దెబ్బతిన్న లింగంపల్లి కుర్దు ఆర్? అండ్? బీ బ్రిడ్జ్?ను సీఎం రేవంత్? రెడ్డి పరిశీలించారు. బ్రిడ్జి పరిస్థితిపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్?ను ముఖ్యమంత్రి సందర్శించారు. బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులు తలెత్తకుండా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. బ్రిడ్జ్? కమ్? బ్యారేజీ లేదా బ్రిడ్జ్ కమ్? చెక్? డ్యామ్? తరహాలో నిర్మించాలని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శాశ్వత పరిష్కారాని ప్రణాళిక సిద్ధం : వరదలకు మైనర్?, మేజర్? ఇరిగేషన్? ప్రాజెక్టుకు దెబ్బతిన్నాయని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. మీ కష్టాలను, జరిగిన నష్టాలను చూడటానికే ఇక్కడికి వచ్చామని భరోసా కల్పించారు. శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇసుక మేటలు తొలగించుకునేందుకు నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. కామారెడ్డిలో వరదలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం అందిస్తామన్నారు. అన్ని సమస్యలు పరిష్కరించే సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులు వరద నష్టాన్ని అంచనా వేయాలని తగు ఆదేశించారు. కామారెడ్డిలోని జీఆర్? కాలనీకి చేరుకున్న సీఎం రేవంత్? రెడ్డి, వరద బాధితులను పరామర్శించి భరోసా ఇచ్చారు.

## జీఎస్టీ ప్రయోజనం బదిలీ చేయాలని కేంద్రమంత్రి కీలక సూచన

ప్రభుత్వం పలు వస్తువులపై ప్రకటించిన జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రయోజనాన్ని పూర్తిగా వినియోగదారులకు బదిలీ చేయాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ పారిశ్రామిక వర్గాలకు పిలుపునిచ్చారు. దీనివల్ల మార్కెట్‌లో వినియోగదారుల నుంచి డిమాండ్ గణనీయంగా పెరిగి, దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఊతం లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఢిల్లీలో జరిగిన 'భారత్ న్యూట్రావర్స్ ఎక్స్ పో 2025' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా పరిశ్రమలకు అమ్మకాల పరిమాణం పెంచుకునే గొప్ప అవకాశం లభిస్తుందని, ఇది పరిశ్రమలకు, వినియోగదారులకు ఇద్దరికీ ప్రయోజనకరమని అన్నారు. "జీఎస్టీ తగ్గింపు ద్వారా ఆదా అయ్యే ప్రతి రూపాయిని వినియోగదారులకే చేరవేయాలి. కొన్ని కేటగిరీలలో జీఎస్టీ 5 శాతానికి తగ్గడం వల్ల ప్రజలకు గణనీయమైన ఆదా లభిస్తుంది. ధరలు తగ్గితే సహజంగానే కొనుగోళ్లు పెరిగి పరిశ్రమల వృద్ధి వేగవంతమవుతుంది" అని గోయల్ వివరించారు. ఈ జీఎస్టీ తగ్గింపును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు ఇచ్చిన 'పండగ కానుక'గా ఆయన అభివర్ణించారు. ఆగస్టు 15న ప్రధాని చెప్పినట్టుగానే జీఎస్టీలో కీలక మార్పులు వచ్చాయని, ఇంత భారీ స్థాయిలో వస్తువులు, సేవలకు ప్రయోజనం చేకూరుతుందని ఎవరూ ఊహించలేదని అన్నారు. ఈ సందర్భంగా పరిశ్రమ వర్గాలు ప్రధాని మోదీకి రెండు కీలక హామీలు ఇవ్వాలని గోయల్ కోరారు. మొదటిది, జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాన్ని పూర్తిగా వినియోగదారులకు అందించడం.. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితి మధ్య కూడా, ఈ ఏడాది తొలి త్రైమాసికంలో భారత జీడీపీ 7.8 శాతం వృద్ధిని నమోదు చేసిందని, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగుతోందని ఆయన గుర్తుచేశారు. 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యంతో దేశ ఆర్థిక వ్యవస్థను 4 ట్రిలియన్ డాలర్ల నుంచి 30 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన పునరుద్ఘాటించారు.

## త్వరలోనే ఏపీకి మరో వందే భారత్ రైలు

తన పార్లమెంట్ నియోజకవర్గమైన నరసాపురం అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు శ్రీనివాసవర్మ తెలిపారు. నియోజకవర్గంలో రైల్వే, జాతీయ రహదారుల ప్రాజెక్టులపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. రూ.3,200 కోట్ల అంచనా వ్యయంతో 165వ జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన డీపీఆర్ సిద్ధమైందని వెల్లడించారు. పరిపాలన సౌలభ్యం కోసం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకేచోట ఉండేలా కొత్త కలెక్టరేట్ నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని శ్రీనివాసవర్మ తెలియజేశారు. ఇక విశాఖ ఉక్కు కర్మాగారం భవిష్యత్తుపైనా ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుతుందంటూ వస్తున్న ప్రచారాన్ని కొట్టిపారేశారు. ఈ ఆరోపణలను ఆయన బాధ్యతారహితమైనవిగా అభివర్ణించారు. ప్లాంట్‌ను నష్టాల నుంచి గట్టెక్కించి, తిరిగి లాభాల బాట పట్టించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని శ్రీనివాసవర్మ స్పష్టం చేశారు. పరిశ్రమ ప్రయోజనాల కోసం కొన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. కార్మికులు, ట్రేడ్ యూనియన్ నాయకులందరి సహకారంతో కర్మాగారాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. జీఎస్టీ తగ్గింపు వంటి సాహసోపేత చర్యల ద్వారా విప్లవాత్మక మార్పులు తీసుకువస్తామని వివరించారు.

## తెలంగాణలో మూడురోజులు వర్షాలు..

అలాగే, సగటు సముద్రమట్టం వద్ద రుతుపవన ద్రోణి జైసల్మేర్, కోట, నర్మదాపురం, సియోని, చాంద్‌బలీ మీదుగా అల్పపీడన ప్రాంతం కేంద్రం మీదుగా తూర్పు ఆగ్నేయం వైపు వాయువ్య బంగాళాఖాతం వరకు విస్తరించి ఉందని.. సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి.. ఉపరితల ఆవర్తనంగుండా ప్రయాణిస్తుందని పేర్కొంది. దక్షిణ గుజరాత్, సౌరాష్ట్ర మీదుగా ద్రోణి ఈశాన్య అరేబియా సముద్రం నుంచి వాయువ్య బంగాళాఖాతం వరకు ప్రయాణిస్తుందని.. మధ్యప్రదేశ్, పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం ఉందని వివరించింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే సూచనలున్నాయని వివరించింది.

# రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్స - యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం

మొదటి పేజి తరువాయి



1.43 కోట్ల మంది పేద కుటుంబాలు, 20 లక్షల మంది ఇతర కుటుంబాలకూ వర్తించేలా ఎన్టీఆర్ వైద్య సేవ హైబ్రిడ్ విధానాన్ని రూపొందించారు. పీపీపీ విధానంలో కొత్త వైద్య కళాశాలలు: కొత్త వైద్య కళాశాలల విషయంలోను కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. పీపీపీ విధానంలో రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదాన్ని తెలిపింది. రెండు దశల్లో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలో పిపిపి పద్దతిలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఆర్ఎఫ్?పీ జారీ చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం అనుమతి ఇచ్చింది. రెండో దశలో మిగిలిన ఆరు ప్రాంతాల్లోని వైద్య కళాశాలలను పీపీపీ కింద ఏర్పాటు చేసేందుకు ఫీజిబిలిటీ రిపోర్టు సిద్ధం చేయాలని నిర్ణయించారు. మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు: భావ ప్రకటన స్వేచ్ఛ ఉండొచ్చు కానీ అది శృతి మించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టుల నివారణకు తీసుకురావాల్సిన విధి విధానాలకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారు. హోంమంత్రి అనిత, నాదెండ్ల మనోహర్, అనగాని, పార్థసారథిలతో ఉపసంఘం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. కొత్త చట్టం తీసుకొచ్చేందుకు నిబంధనల రూపకల్పనకు ఉపసంఘం కృషి చేయనుంది. తప్పుడు పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు ఉండేలా చట్టం ఉండాలని సీఎం వ్యాఖ్యానించారు. అక్రమ నిర్మాణాలు క్రమబద్ధీకరణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇకపై ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా అధికారులు కఠినంగా ఉండాలని చంద్రబాబు ఆదేశించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం తాజా రాజకీయ అంశాల పై సహచరులతో చర్చించారు. కేంద్రానికి అభినందనలు తెలిపిన కేబినెట్: జీఎస్టీ సంస్కరణలు తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వానికి మంత్రివర్గం అభినందనలు తెలిపింది. భారత్ త్వరలోనే ప్రపంచంలో తొలి 3 స్థానాల్లో ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. 2047 లక్ష్యాలకు అనుగుణంగా మొదటి స్థానంలో నిలుస్తామని సీఎం వెల్లడించారు. సుగాలి ప్రీతి కేసు ప్రస్తావించిన సీఎం: సుగాలి ప్రీతి అనుమానాస్పద మృతి కేసు సీబీఐకి అప్పగించిన విషయాన్ని మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించారు. సుగాలి ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని స్పష్టం చేశారు. కుటుంబానికి అండగా నిలిచినందుకు రాజకీయంగా తనని టార్గెట్ చేస్తున్నారని పవన్ కల్యాణ్? ఆవేదన వ్యక్తం చేశారు. స్వార్థ రాజకీయాలు కోసం చేసే విషప్రచారాన్ని ధీటుగా తిప్పికొడదామని వెల్లడించారు. యూరియా నిల్వలపైన జరుగుతున్న దుష్ప్రచారం పైనా చర్చించారు. రాష్ట్రంలో ఎరువులు ఇబ్బందులు లేకుండా చేసుకున్నా వైఎస్సార్సీపీ దుష్ప్రచారం చేసిందని చంద్రబాబు మండిపడ్డారు. సమస్య లేకుండా చేసుకున్నా సరైన సమయంలో వైఎస్సార్సీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టలేదని అన్నారు. శాఖల మధ్య సమన్వయంతో ఇకపై ఇలాంటి దుష్ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో పెట్టే పోస్టులకు ఆధార్ అకౌంటబిలిటీ లాంటిది ఉండేలా చట్టం ఉండాలనే అంశంపై చర్చ జరిగింది. విమర్శలను సమర్థంగా తిప్పికొడదాం: ఎన్డీఏ భాగస్వామి పక్షాలపై ఎలాంటి విమర్శ వచ్చినా గట్టిగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సహచరులకు సూచించారు. మోదీ తల్లిపై రాహుల్ గాంధీ విమర్శలను సకాలంలో తిప్పికొట్టాల్సి ఉందన్నారు. కూటమి పార్టీలుగా పరస్పరం సహకరించుకుంటూ ఎవరిపై ఎలాంటి విమర్శ వచ్చినా సమర్థంగా తిప్పికొడదామని తెలిపారు. కిలేడీ అరుణ వ్యవహారంలో అధికారులు సరైన రీతిలో సందించకపోవటం వల్ల నేతలు నింద పడాల్సి వస్తోందని నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. శ్రీకాంత్?కు అరుణ పెరోల్ ఇప్పించిన ఘటనలో అధికారులు కూడా స్పందించి ఉండాల్సిందన్నారు. సుగాలి ప్రీతి అంశంలోనూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంపై అధికారులు మాట్లాడితే బాగుండేదని మనోహర్ అభిప్రాయపడ్డారు.

# శ్లాబుల మార్పుతో రైతులకు మేలు

మొదటి పేజి తరువాయి

విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. సెప్టెంబర్? 22 నుంచి మనదేశంలో 5 శాతం, 18 శాతం జీఎస్?టీ శ్లాబులు అమల్లో ఉంటాయని వెల్లడించారు. ఈ మార్పుతో భారతీయ రైతులకు ఎంతో ప్రయోజనం కలగనుంది. దేశంలోని సామాన్య ప్రజల ఆస్పత్రి ఖర్చులు తగ్గనున్నాయి. హోటల్ బిల్లులు 7 శాతం దిగిరానున్నాయి. ఇంతకీ జీఎస్?టీ రేట్ల హేతుబద్ధీకరణ వల్ల వస్తుసేవల్లో ఏవి చౌక అవుతాయి ? ఏవి ఖరీదవుతాయి ?తెలుసుకుందాం.

జై కిసాన్ : వ్యవసాయ యంత్రాలపై జీఎస్?టీ డౌన్

మన దేశానికి రైతులే వెన్నెముక. నేటికీ భారత్‌లో ఎక్కువ మంది ప్రజలకు ప్రధాన జీవనాధారం వ్యవసాయమే. రైతులు వ్యవసాయ అవసరాల కోసం నిత్యం ఎన్నో యంత్రాలు, క్రిమి సంహారకాలు(పెస్టిసైడ్స్), ఎరువులు (ఫెర్టిలైజర్స్) వినియోగిస్తుంటారు. 15 హార్స్‌పవర్ లోపు సామర్థ్యం కలిగిన డీజిల్ ఇంజిన్లు, చేతి పంపులు, బిందు సేద్యం పరికరాలు, స్ప్రింక్లర్ల నాజిల్‌లు, నేలను చదును చేసే యంత్రాలు, ఉద్యానవన యంత్రాలు, పంటకోత యంత్రాలు, నూర్పిడి యంత్రాలు, కంపోస్టింగ్ యంత్రాలు, ట్రాక్టర్లపై జీఎస్?టీని ప్రస్తుతమున్న 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. సెల్ఫ్ లోడింగ్ వ్యవసాయ ట్రైలర్లు, మనుషుల సాయం అవసరమైన తోపుడు బండ్లకు కూడా ఈ తగ్గింపు వర్తిస్తుంది. అయితే 1800 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం కలిగిన సెమీ ట్రైలర్‌ల కోసం వినియోగించే రోడ్ ట్రాక్టర్లకు ఈ తగ్గింపు వర్తించదు. జీఎస్?టీ తగ్గినందు వల్ రైతులకు గణనీయంగా డబ్బు ఆదా కానుంది.

ట్రాక్టర్ల భాగాల ధరలు తగ్గుతాయ్

ట్రాక్టర్ వెనుక భాగపు టైర్లు, ట్యూబ్‌లు, ట్రాక్టర్లలో వినియోగించే 250 సీసీ కంటే ఎక్కువ సిలిండర్ సామర్థ్యం కలిగిన డీజిల్ ఇంజిన్లు, ట్రాక్టర్ల హైడ్రాలిక్ పంపులు, వెనుక చక్రాల రిమ్, సెంటర్ హౌసింగ్, ట్రాన్స్‌మిషన్ హౌసింగ్, ఫ్రంట్ యాక్సిల్ సపోర్ట్, బంపర్లు, బ్రేక్ అసెంబ్లీ, గేర్ బాక్స్‌లు, ట్రాన్స్ యాక్సిల్స్, రేడియేటర్ అసెంబ్లీ అండ్ కూలింగ్ సిస్టమ్ భాగాలు, ట్రాక్టర్ల ఇతరత్రా భాగాలు, సహాయక పరికరాలపై జీఎస్?టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. దీంతో ఇవన్నీ చౌకగా లభించనున్నాయి.

ఎరువులు, బయో పెస్టిసైడ్లపై జీఎస్?టీ 5 శాతమే

సల్ఫ్యూరిక్ ఆమ్లం, నైట్రిక్ ఆమ్లం, అమోనియా వంటి కీలక ఎరువుల ఇన్‌పుట్‌లపై జీఎస్?టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. పలు బయో పెస్టిసైడ్ల ధరలూ తగ్గనున్నాయి. ఎందుకంటే బాసిల్లస్ తురింజియెన్సిస్ రకాలు, ట్రైకోడెర్మా విరైడ్, ట్రైకోడెర్మా హర్జియనమ్, సూడోమోనాస్ ఫ్లోరోసెన్స్, బ్యూవేరియా బాసియానా, హెలికోవర్పా ఆర్మిగెరా ఎన్‌పీవీ, స్పోడోప్టెరా లిటురా ఎన్‌పీవీ, వేప ఆధారిత పురుగుమందులు, సింబోపోగన్ వంటి బయో పెస్టిసైడ్‌లపై జీఎస్?టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. దీంతోపాటు 'ఎరువుల నియంత్రణ ఉత్తర్వు -1985' కింద పొందుపర్చిన సూక్ష్మ పోషకాలపైనా జీఎస్?టీని 5 శాతానికి తగ్గించారు.

ఆరోగ్య భరోసా : ఆస్పత్రి ఖర్చులను తగ్గించేలా మార్పులు

దేశంలోని సామాన్య ప్రజల ఆస్పత్రి ఖర్చులను తగ్గించే దిశగా కేంద్ర ప్రభుత్వం ముఖ్యమైన జీఎస్?టీ సంస్కరణలు చేసింది. దీనివల్ల గుండె జబ్బులు, క్యాన్సర్, డయాబెటిస్, ఎయిడ్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి ఆర్థిక ఊరట లభించనుంది. ఇలాంటి వ్యాధుల చికిత్సకు ప్రజలు నిత్యం వినియోగించే మందులు, ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులు, వైద్య పరికరాలపై ప్రస్తుతం 12 శాతం నుంచి 18 శాతం దాకా జీఎస్?టీ ఉంది. వీటిలో కొన్నింటిపై జీఎస్?టీని 5 శాతానికి, మరి కొన్నింటిపై జీఎస్?టీని జోరోకు మోదీ సర్కారు తగ్గించింది. దీనివల్ల ఎంతోమంది వ్యాధిగ్రస్తుల నెలవారీ ఆస్పత్రి ఖర్చులు గణనీయంగా తగ్గనున్నాయి. థర్మామీటర్లపై జీఎస్?టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు. అత్యవసరాల్లో వినియోగించే మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్, డయాగ్నస్టిక్ కిట్లు, రీఏజెంట్లు, గ్లూకోమీటర్, టెస్ట్ స్ట్రిప్‌లు, కరెక్టివ్ గ్లాసులపైనా జీఎస్?టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించారు.

బీమా రయ్ రయ్ : చౌకగా పాలసీలు

ఇప్పటివరకు జీవిత బీమా పాలసీలు, ఆరోగ్య బీమా పాలసీల ప్రీమియంలపై మనం జీఎస్?టీని చెల్లించాం. ఇకపై వాటిపై జీఎస్?టీని చెల్లించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఆ పాలసీలను జీఎస్?టీ నుంచి మోదీ సర్కారు మినహాయించింది. దీనివల్ల రాబోయే రోజుల్లో దేశ ప్రజలు పెద్దసంఖ్యలో జీవిత బీమా పాలసీలు, ఆరోగ్య బీమా పాలసీలు తీసుకునే అవకాశం ఉంది. ప్రత్యేకించి ఎగువ మధ్యతరగతి వర్గం నుంచి మంచి స్పందన వచ్చే ఛాన్స్ ఉంది. దీనివల్ల బీమా వ్యాపారం రెక్కలు తొడగనుంది. ప్రత్యేకించి ఆరోగ్య బీమా పాలసీలు పెరిగితే, ప్రభుత్వంపై ప్రజా వైద్యఖర్చుల భారం గణనీయంగా తగ్గనుంది. సరుకుల రవాణాకు సంబంధించిన థర్డ్ పార్టీ బీమా సేవలపై ఇప్పటివరకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ)తో 12 శాతం జీఎస్టీని విధించేవారు. ఇకపై ఐటీసీ సహా 5 శాతం జీఎస్?టీ చెల్లిస్తే సరిపోతుంది.

పర్యాటకానికి ఊతం : హోటల్ గదుల రేట్లు తగ్గుముఖం

జీఎస్?టీ సంస్కరణల ప్రభావంతో హోటళ్లలోని గదుల బుకింగ్ రేట్లు బాగా తగ్గనున్నాయి. దీనివల్ల మన దేశంలో పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం లభించనుంది. ప్రత్యేకించి భారతీయ టూరిస్టులు తక్కువ రేటుకే హోటల్ గదులను బుక్ చేసుకోగలుగుతారు. ప్రస్తుతం అన్ని రకాల హోటల్ గదుల బుకింగ్‌పై ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ)తో 12 శాతం జీఎస్?టీని విధిస్తున్నారు. దీన్ని 5 శాతానికి తగ్గించారు. రూ.7500లోపు రేటు కలిగిన హోటల్ గదుల బుకింగ్‌కు ఈ మార్పు వర్తిస్తుంది. ఎకానమీ క్లాస్ విమాన టికెట్లపై 5 శాతం జీఎస్?టీనే విధించాలని నిర్ణయించారు.

# కన్న తల్లినే సరిగ్గా పట్టించుకోని సైకో.. జగన్‌పై లోకేష్ ఘాటు వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

అమరావతి, : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో ఇవాళ (గురువారం) ఏపీ కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ క్రమంలో మంత్రివర్గ సమావేశానికి ముందు మంత్రులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అల్పాహార విందు ఇచ్చారు. ఈ భేటీలో మంత్రులకు పలు కీలక సూచనలు చేశారు నారా లోకేష్. డీఎస్సీకి ఎన్ని ఇబ్బందులు సృష్టించినా రికార్డు స్థాయిలో 16వేల పై చిలుకు పోస్టులు విజయవంతంగా భర్తీ చేశామని ఉద్ఘాటించారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఒక్క డీఎస్సీ కూడా సక్రమంగా నిర్వహించలేదని విమర్శించారు. డీఎస్సీ అభ్యర్థులందరితో ఒక అభినందన సభ నిర్వహిస్తే బాగుంటుందని ఈ సమావేశంలో మంత్రులు అభిప్రాయపడ్డారు. గత ఏడాది ఇదే సమయంలో తలెత్తిన బుడమేరు వరదపై మంత్రులు చర్చించారు. జగన్ ఐదేళ్ల నిర్వాకం వల్ల బుడమేరు కట్ట తెగి సమస్యలు ఎదుర్కొన్నామని లోకేష్ ప్రస్తావించారు.

అన్ని శాఖలతో సమన్వయం..

గత ఏడాది అనుభవాలతో ఈసారి అప్రమత్తంగా ఉన్నామని లోకేష్ చెప్పుకొచ్చారు. అన్ని శాఖల సమన్వయంతో గత ఏడాది సవాళ్లను ధీటుగా ఎదుర్కొన్నామని లోకేష్ స్పష్టం చేశారు. ఇన్‌చార్జ్ మంత్రులు తమ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల్లో కార్యకర్తలను కలవాలని లోకేష్ సూచించారు. కార్యకర్తల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌లు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తల నుంచి నియోజకవర్గ పరిస్థితులపై ఇన్‌చార్జ్ మంత్రులు ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు లోకేష్. జిల్లాల్లో ఎక్కడైనా యూరియా సమస్య ఉందా అని లోకేష్ ఆరా తీశారు. అన్ని జిల్లాల్లో తగినంత లభ్యత ఉందని మంత్రులు సమాధానం ఇచ్చారు. అక్కడక్కడా రైతులు క్యూ ఉన్నా వెంటనే అధికారులు సమస్యలను పరిష్కరిస్తున్నారని మంత్రులు చెప్పుకొచ్చారు. రైతుల ముసుగులో వైసీపీ నేతలు చేసే కుతంత్రాలను ధీటుగా తిప్పి కొట్టాలని లోకేష్ పేర్కొన్నారు.



వైసీపీ నేతలది సంకట స్థితి..

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి రోజు కన్న తల్లి పట్ల జగన్ వ్యవహరించిన తీరు రాష్ట్రమంతా చూసిందని లోకేష్ గుర్తుచేశారు. కన్న తల్లినే సరిగ్గా పట్టించుకోని సైకోయిజం జగన్ రూపంలోనే చూశామని లోకేష్ తెలిపారు. కన్న తల్లి, సొంత చెల్లితో జగన్‌కు ఉన్న విభేదాలతోనే పార్టీలో ఇమడలేక, బయటకు రాలేక చాలా మంది వైసీపీ నేతలు సంకట స్థితి ఎదుర్కొంటున్నారని మంత్రులు వివరించారు. అయితే, లోకేష్‌తో జరిగిన ఈ భేటీలో తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిణామాలపైనా మంత్రుల మధ్య చర్చ జరిగినట్లు సమాచారం.

చారిత్రాత్మక సంస్కరణ..

ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీలో నాలుగు స్లాబ్‌లను రెండుకు కుదించి నిత్యావసరాల ధరలు తగ్గించడం చారిత్రాత్మక సంస్కరణ అని లోకేష్ ఉద్ఘాటించారు. సరళమైన వృద్ధి, ఆధారిత పన్ను విధానం ఒక నిర్ణయాత్మక అడుగును సూచిస్తోందని తెలిపారు. ఈ మైలురాయి సంస్కరణలు చేపట్టిన ప్రధానమంత్రి నరేంద్రమోదీని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని లోకేష్, మంత్రులు పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, మ్యాప్‌లు, చార్టులు, పెన్సిళ్లు, షార్ప్‌నర్లు, వ్యాయామ పరికరాలపై జీఎస్టీ తగ్గింపులను విద్యా శాఖ మంత్రిగా ప్రత్యేకంగా స్వాగతిస్తున్నానని చెప్పుకొచ్చారు. విద్యపై కుటుంబాల భారాన్ని తగ్గించడంలో జ్ఞాన-ఆధారిత ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడంలో ఇవి చాలా దోహదపడతాయని లోకేష్ నొక్కిచెప్పారు.

అయ్యన్నపాత్రుడుకి బర్త్ డే విషెస్..

అలాగే ఈ సమావేశంలో ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకి లోకేష్, మంత్రులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ప్రజాసంక్షేమం కోసం వారు విశేష కృషి చేశారని కొనియాడారు. తాను చేపట్టిన పదవులకు వన్నెతెచ్చారని ప్రశంసిచారు. ఎక్కడా రాజీపడని మనస్తత్వం అయ్యన్న పాత్రుడు సొంతమని కీర్తించారు. అయ్యన్న పాత్రుడు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని మనసారా కోరుకుంటున్నానని నారా లోకేష్, మంత్రులు పేర్కొన్నారు.

# మేం హామీని నిలబెట్టుకున్నాం

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ : రాష్ట్రంలో గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని గ్రామపాలనాధికారుల (జీపీవో) నియామకంతో నిలబెట్టుకున్నామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూ సమస్యలపై తెలంగాణ ప్రజానీకానికి, రైతాంగానికి మరింత మెరుగైన సేవలందించడానికి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రెవెన్యూ సేవలను గ్రామ స్థాయి వరకు అందించడానికి జీపీవో సేవలను ఒకటి, రెండు రోజుల్లో అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ఈ నెల 5న శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సాయంత్రం 4 గంటలకు జీపీవోలకు హైటెక్స్‌లో నియామక పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. గురువారం సచివాలయంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడారు. జీపీవోలుగా విధులు నిర్వహించడానికి ఆసక్తి చూపిన వీఆర్వో, వీఆర్ఏలకు రెండు విడతల్లో నిర్వహించిన రాత పరీక్షల్లో 5,106 మంది ఎంపికయ్యారని మంత్రి తెలిపారు. వీరి రాకతో గ్రామ స్థాయిలో ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత బాగా అందుతాయన్నారు.

### యాదాద్రి ఆలయానికి రిటైర్డ్

### ప్రభుత్వ ఉద్యోగి భారీ విరాళం

ఆనాటి ప్రభుత్వ పెద్దలు చెబితే వినలేదన్న అక్కసుతో వీఆర్వో, వీఆర్ఏల వ్యవస్థను రద్దు చేశారని, ఈ చర్య వలన గ్రామీణ ప్రాంతాల్లో సామాన్యులకు రెవెన్యూ సేవలు దూరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రెవెన్యూ సేవలు గ్రామ స్థాయి వరకు అందించాలనే లక్ష్యంతో గ్రామ పరిపాలనాధికారులను నియమిస్తున్నామన్నారు. చారిత్రాత్మకమైన భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టామన్నారు. రెవెన్యూ, సర్వే విభాగానికి మధ్య అవినాభావ సంబంధం ఉందని, సర్వే విభాగం బలోపేతం తోనే రెవెన్యూ వ్యవస్థలో మెరుగైన సేవలు అందించగలు గుతామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సర్వే విభాగాన్ని బలోపేతం చేస్తున్నామని, గత పదేళ్ళలో సర్వే విభాగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఇందుకు అవసరమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను కూడా వచ్చే నెల మొదటి వారంలోగా అందుబాటులోకి తీసుకురాబోతున్నామని ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే మొదటి విడతలో 7 వేల మందికి శిక్షణ ఇవ్వడం, అర్హత పరీక్ష నిర్వహించడం పూర్తయినట్లు వివరించారు. 40 రోజుల పాటు నిర్వహిస్తున్న అప్రెంటిస్ శిక్షణ కూడా త్వరలో పూర్తి చేసుకోబోతున్నారని తెలిపారు. గత నెల 18వ తేదీ నుంచి రెండవ విడతలో మూడు వేల మందికి 21 జిల్లాల్లో శిక్షణ ప్రారంభించినట్లు తెలిపారు.

# ఆఫ్ఘనిస్థాన్ లో భూకంప విలయం... 2,217కి చేరిన మృతుల సంఖ్య



భూకంప తీవ్రత అత్యధికంగా ఉంది. సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ, కొండ ప్రాంతాలు కావడంతో సహాయక బృందాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తాలిబాన్ ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం, ఈ భూకంపంలో ఇప్పటివరకు 2,217 మంది ప్రాణాలు కోల్పోయారని, సుమారు 4,000 మంది గాయపడ్డారని డిప్యూటీ ప్రభుత్వ ప్రతినిధి హందుల్లా ఫిత్రత్ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.0గా నమోదైంది.

మట్టి దిబ్బలుగా మారిన గ్రామాలు

భూకంప ధాటికి అనేక గ్రామాలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. మట్టి, కలపతో నిర్మించిన ఇళ్లు పేకమేడల్లా కూలిపోవడంతో వందలాది కుటుంబాలు శిథిలాల కింద చిక్కుకుపోయాయి. హెలికాప్టర్లు దిగలేని మారుమూల పర్వత ప్రాంతాల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు తాలిబాన్ అధికారులు కమాండోలను గాల్లోంచి దించుతున్నారు. ఇదిలా ఉండగా, గురువారం మరోసారి 4.8 తీవ్రతతో భూమి కంపించడం ప్రజలను మరింత భయాందోళనకు గురిచేసింది. యూఎస్ జియోలాజికల్ సర్వే (%ఖూ+ూ%) ప్రకారం, మంగళవారం కూడా 5.2 తీవ్రతతో భూకంపం సంభవించింది.

భారత్ మానవతా సాయం

ఈ విపత్తుపై స్పందించిన భారత్, ఆఫ్ఘనిస్థాన్‌కు అండగా నిలిచింది. 21 టన్నుల సహాయ సామగ్రితో కూడిన విమానాన్ని కాబూల్‌కు పంపింది. ఇందులో టెంట్లు, దుప్పట్లు, అత్యవసర మందులు, జనరేటర్లు, నీటి ట్యాంకులు ఉన్నాయి. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని, అవసరమైన మరింత సహాయం అందిస్తామని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తెలిపారు. యూరేషియన్, ఇండియన్ టెక్టోనిక్ ప్లేట్ల సమీపంలో ఉండటం, బలహీనమైన నిర్మాణాల కారణంగా ఆఫ్ఘనిస్థాన్‌లో తరచూ భూకంపాలు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి.

# సంపాదకీయం

## డిగ్రీలు చాలవు నైపుణ్యాలే కీలకం

ఉద్యోగాల్లో స్థిరపడాలని, ఉన్నత భవిష్యత్తుకు దారులు వేసుకోవాలని ఏటా కొన్ని లక్షల మంది పట్టభద్రులు కలలు కంటుంటారు. అయితే కళాశాలల నుంచి కార్యాలయాల వరకు ప్రస్థానం అంత తేలికగా జరగడం లేదు. వాస్తవం ఏమిటంటే%-% దేశంలో అటు ఉద్యోగాలూ ఉన్నాయి, ఇటు పట్టభద్రులైన ఆశావహులూ ఉన్నారు. కానీ ఈ రెండింటి మధ్య పొంతనే కుదరడం లేదు. భారతదేశంలో ఉన్నది నిరుద్యోగ సమస్య కాదుబీ ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు లేని సమస్య! ఇటీవలే విడుదలైన 'ఇండియా స్కిల్స్ రిపోర్ట్ %-% 2025' ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. 2024 నివేదిక ప్రకారం మన పట్టభద్రుల్లో 51శాతం మంది మాత్రమే ఉద్యోగం చేసేందుకు అవసరమైన అర్హతలు కలిగి ఉన్నారు. ఆందోళనకరమైన అంశం ఏమిటంటే%-% 8.25 శాతం మంది మాత్రమే చదువుకున్న విషయాలకు సంబంధించిన ఉద్యోగాలు చేస్తున్నారు. మిగిలినవారంతా విద్యార్హతలతో సంబంధం లేని పనుల్లో స్థిరపడుతున్నారు. లేదా తక్కువ వేతనాలతో రాజీ పడిపోతున్నారు. డిగ్రీలు ఉద్యోగాల దిశగా దారిచూపడం లేదు. దేశంలో బాగా వృద్ధి చెందుతున్న రంగాల్లో ఉద్యోగాలకు కొదవ లేనేలేదు. 2030 నాటికి దేశీ ఫార్మా రంగం విలువ పది లక్షల కోట్ల రూపాయలకు చేరుతుంది. కానీ ఈ రంగం నిత్యం ప్రతిభావంతుల కొరతను కూడా ఎదుర్కొంటున్నది. ప్రొడక్షన్, డాక్యుమెంటేషన్, రెగ్యులేటరీ, కంప్యూటర్ పరిజ్ఞానం, హ్యాండ్స్ ఆన్ ల్యాబ్ లాంటి అంశాల్లో శిక్షణ పొందిన అభ్యర్థులు లేరని కంపెనీలు చెబుతున్నాయి. ఈ రంగాల్లో లక్షల మందికి ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉన్నా 30శాతం వరకూ ఖాళీలు భర్తీ కాకుండా మిగిలిపోతున్నాయి. బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగాల్లో మరీ ముఖ్యంగా డిజిటల్ బ్యాంకింగ్, కస్టమర్ అడ్వైజరీ, ఇన్స్యూరెన్స్ సేల్స్ ఉద్యోగాలకు భారీ ఎత్తున నియామకాలు జరుగుతున్నా 40శాతం మంది ఆశావహుల అర్హతలు ఈ ఉద్యోగ అవసరాలకు సరిపోవడం లేదు. డిగ్రీలు, మంచి అకడెమిక్ రికార్డు ఉన్నప్పటికీ చాలామందికి ఆర్థిక వ్యవహారాలు, డిజిటల్ ప్లాట్‌ఫామ్స్, సాఫ్ట్ స్కిల్స్ వంటి అంశాల్లో తగినంత అవగాహన ఉండటం లేదు. ఇదేదో కొందరికి ఉద్యోగాలు రాకుండా పోవడం అన్న సమస్య కాదు. ఇది ఒక నిశ్శబ్ద ఆర్థిక సంక్షోభం. ఈనాడు యువత నిరుద్యోగాన్ని ఎదుర్కోవడం అంటే, పరిశ్రమల్లో అవసరానికి తగ్గ ప్రావీణ్యం లేకపోవటంగా అర్థం చేసుకోవాలి. ఈ సమస్యకు మూలాలు ఎక్కడ? దేశంలోని రెండవ మూడవ తరగతి నగరాల్లోని ఉన్నత విద్యాసంస్థలు వాస్తవిక జ్ఞానం కంటే సైద్ధాంతిక జ్ఞానానికే ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నాయి. పరిశ్రమలకు కావాల్సింది ఏమిటి%-% కమ్యూనికేషన్, అనలిటిక్స్ లేదా ఆయా రంగాలకు అవసరమైన అంశాలు. కానీ విద్యాసంస్థలు ఈ అంశాల్లో ఏ మాత్రం శిక్షణ ఇవ్వటం లేదు. శోచనీయమైన అంశం ఏమిటంటే ఇక్కడ తెలివికి కొరత లేదు, కానీ మార్గదర్శనం మాత్రం తక్కువ. ఏ రంగాల్లో డిమాండ్ ఉంది, అవసరమైన నైపుణ్యాలు ఏమిటి, వేతనాలు ఎలా ఉన్నాయి... తదితర విషయాల పట్ల చాలా మంది పట్టభద్రులకు కూడా అవగాహన ఉండటం లేదు. ఇంకోలా చెప్పాలంటే ఏ నైపుణ్యాలు సమకూర్చుకుంటే తమకు ఉద్యోగం వస్తుందన్నది తెలియటం లేదన్నమాట. నైపుణ్యలేమి సమస్యపై దేశంలోని పలు రాష్ట్రాలు ఇంకా ప్రణాళిక దశలోనే ఉన్న తరుణంలో తెలంగాణ ఈ సమస్యకు అసలైన పరిష్కారాన్ని అమలు చేస్తోంది. తొలుత ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో కృత్రిమ మేధను ఒక బోధనాంశంగా ప్రవేశపెట్టిన తొలి రాష్ట్రం తెలంగాణనే. ఫలితంగా పాఠశాల, ఇంటర్మీయట్ దశల్లోనే విద్యార్థులు కృత్రిమ మేధకు సంబంధించిన ప్రాథమిక అంశాలు, తర్కం నేర్చుకునే వీలు ఏర్పడింది. టెక్ ఆధారిత ప్రపంచంలో ముందడుగు వేసే మార్గం ఇదే. టీ%-%ఫైబర్ ఇందులో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ఇప్పటికే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ'ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. నైపుణ్యాల శిక్షణకు ప్రభుత్వ రంగంలో ఏర్పాటైన మొట్టమొదటి యూనివర్శిటీ ఇదే. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఇదొక కలల ప్రాజెక్టు. సీఎం కోరిక మేరకు ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఈ స్కిల్స్ యూనివర్సిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించడం ఒక ఘన విజయంగా చెప్పుకోవాలి. పారిశ్రామిక రంగం సాయంతో విద్యుత్తు వాహనాలు, ఏవియేషన్, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, జ్యుయెలరీ డిజైన్, రోబోటిక్స్, ఫార్మా, లాజిస్టిక్స్ వంటి వేర్వేరు అంశాల్లో ఇక్కడ శిక్షణ దొరుకుతోంది. ఇక్కడ ట్రెయినింగ్ ఇచ్చేది కూడా పరిశ్రమకు చెందినవారే. టీసీఎస్ ఐయాన్ సంస్థ 20 వారాల 'ప్లేస్‌మెంట్ సక్సెస్ ప్రోగ్రామ్'ను జులైలో ప్రారంభించింది. కోర్సు పూర్తి కాకముందే తొలి బ్యాచ్ విద్యార్థుల్లో 82 శాతం మందికి ఉద్యోగావకాశాలు ఖాయమయ్యాయి. సాంకేతిక అంశాల్లో క్షేత్రస్థాయి శిక్షణ అవసరమన్న అంచనాతో తెలంగాణ ప్రభుత్వం 'టాటా టెక్నాలజీస్' సాయంతో రాష్ట్రంలోని 65 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రెయినింగ్ సెంటర్లు (ఏటీసీ)గా అభివృద్ధి చేస్తున్నది. వీటిల్లో ఇప్పుడు మెకాట్రానిక్స్, ప్రిసిషన్ ఇంజినీరింగ్, సోలార్ ఎనర్జీ సిస్టమ్స్ వంటి ఇవ్వాల్టి ఇండస్ట్రీ అవసరాలకు తగిన అంశాల్లో కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. పరిశోధనశాలల్లో కాకుండా పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలన్నమాట. టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) ద్వారా ప్రభుత్వం సాంకేతిక అంశాలతోపాటు సాఫ్ట్‌స్కిల్స్, కమ్యూనికేషన్, ఇంటర్వ్యూలలో ఆత్మవిశ్వాసంతో వ్యవహరించడం ఎలా అన్న విషయాలపై ఆన్‌లైన్, ప్రత్యక్ష శిక్షణను ఇస్తోంది. రాష్ట్రంలోని 147 ఇంజనీరింగ్ కాలేజీలు, 447 డిగ్రీ, పీజీ కళాశాలలు, 96 పాలిటెక్నిక్‌లు, 56 ఫార్మసీ, 25 బిజినెస్ మేనేజ్‌మెంట్ కాలేజీలు నైపుణ్య శిక్షణ కోసం టాస్క్ సేవలను అందిస్తోంది.

## పరువుతీస్తున్న 'ప్రక్షాళన'!




అనుకున్నదొక్కటైతే అయింది మరొకటి. బిహార్‌లో ఆఖరి నిమిషంలో ఆదరాబాదరాగా ఎన్నికల సంఘం (ఈసీ) తలపెట్టిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) అసలే అంతంతమాత్రంగా ఉన్న ఆ సంస్థ ప్రతిష్ఠను మరింత దెబ్బ తీసింది. ఓటర్లలో దొంగలున్నారన్న నిర్ణయానికొచ్చి, వారందరినీ ఏరిపారేయాలను కోవటం దీనంతటికీ కారణం. పోనీ అందుకు ప్రాతిపదికేమిటో ఎవరికీ తెలియదు. ఏడెనిమిది నెలల క్రితం ఎన్నో వ్యయప్రయాసలకోర్చి తానే రూపొందించిన జాబితాలో అవకతవకలున్నాయని అంగీకరించటమంటే తన పనితీరు సరిగా లేదని ఒప్పు కోవటమేనని ఆ సంస్థకు తోచలేదు. 2.74 కోట్ల మంది ఓటర్లలో 99.5 శాతం మంది తమ అర్హతలకు సంబంధించిన పత్రాలు సమర్పించారని ఈసీ సర్వోన్నత న్యాయస్థానానికి చెప్పగా ముసాయిదా జాబితా అవకతవకలు ఒక్కోటే బయటపడి దిగ్భ్రాంతి కలిగి స్తున్నాయి. అర్హులైన ఓటర్లు ఈసీ అడిగిన 11 పత్రాల్లో ఏదో ఒకటైనా దాఖలు చేయటానికి తిప్పలు పడుతుంటే అనర్హులైనవారు, అనుమానాస్పద వ్యక్తులు దర్జాగా జాబితాలో చోటు దక్కించుకున్నారు. కేవలం 39 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మీడియా సంస్థ 'రిపోర్టర్స్ కలెక్టివ్' నిశితంగా పరిశీలిస్తే అనేక అవకతవకలు బయటపడ్డాయి. ఒకే పేరు,తండ్రి/భర్త పేర్లు ఉండి కనీసం రెండు నియోజకవర్గాల్లో ఓటర్ల జాబితాకెక్కిన 1,87,643 కేసుల్ని ఆ సంస్థ బయటపెట్టింది. కొందరైతే ఒక నియోజకవర్గంలోనే నదురూ బెదురూ లేకుండా ఆ పని చేశారు. మరికొందరు చిరునామాలు మార్చే శ్రమ కూడా తీసుకోలేదు. 'స్వచ్ఛమైన జాబితా' రూపకల్పనే ధ్యేయమంటున్న ఈసీ ఈ దొంగ ఓటర్ల విజృంభణకు ఏం సంజాయిషీ ఇస్తుంది? కనీసం అలాంటి విపరీతాలకు కారణమైనవారిపై చర్య తీసుకుంటామని చెప్పటం లేదు. పైగా బిహార్ ప్రధాన ఎన్నికల అధికారి(సీఈఓ) 'రిపోర్టర్స్ కలెక్టివ్' వెల్లడించిన అంశాలను ఖండించారు. ఈ క్రమంలో వారు ఎక్కడెక్కడ పొరబడ్డారో చెప్పేందుకు కూడా ప్రయత్నించలేదు. తనకున్న పరిమిత వనరులతో కేవలం 39 చోట్ల ముసాయిదాలో ఒక సంస్థ ఇన్ని లోపాల్ని పసిగట్టగలిగితే, ఓటర్లు అందజేసిన అర్హతా పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి నిగ్గుదేల్చే పనిలో తలమునకలైవున్న వేలాదిమంది ఎన్నికల సిబ్బంది ఏం పనిచేస్తున్నట్టు? వారిపై అధికార పక్షాల ఒత్తిళ్లున్నాయా? ముసాయిదాలో తొలగించిన 65 లక్షల మందీ ఈసీ దృష్టిలో నకిలీ ఓటర్లు. అందుకోసమే వారి వినతుల్ని పరిశీలించటానికి మొదట్లో ఆ సంస్థ సిద్ధపడలేదు. అందు కోసం సర్వోన్నత న్యాయస్థానం జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. గడువు ముగిసిన సోమ వారం నాటికి కేవలం 33,000 మంది మాత్రమే పత్రాలు సమర్పించారని ఈసీ చెబుతోంది. పొట్ట చేతబట్టుకుని నలు మూలలకూ పోయే సాధారణ కూలీలు, కార్మికులు తమ చిరునామాల్లో ఉండటం, ఈసీ అడిగిన పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించటం అంత తేలికా? చిరునామాల్లో లేకపోతే మరణించినట్టు లేదా శాశ్వతంగా ఆ చిరునామా నుంచి నిష్క్రమించినట్టు ఎన్నికల సిబ్బంది రాసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. అయితే 'ఓట్ చోరీ' నినాదంతో ఉద్యమిస్తున్న విపక్షాలు సైతం ఆ సమస్య విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలి. సర్వోన్నత న్యాయస్థానం చెప్పినట్టు రాజకీయ పక్షాలు చురుగ్గా కదలాలి. తమ కార్యకర్తల సాయంతో అర్హులైనవారు ఓటర్ల జాబితాలకెక్కేలా సాయపడాలి. ఈ మొత్తం వ్యవహారంలో ఎవరిది పైచేయి అవుతుందన్న ప్రశ్న అర్థరహితం. ఎన్నికల నిర్వహణ క్రతువులో తలమునకలై ఉండాల్సిన ఈసీ జవాబుదారీతనాన్ని ప్రదర్శించాలి. నిలదీస్తున్నదెవరన్న విచికిత్సకు పోకుండా నిజాన్ని నిగ్గుతేల్చి తేల్చాలి. ఎందుకంటే రాగల కాలంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ 'సర్' అమలు ప్రారంభ మవుతుందని ఆ సంస్థే చెబుతోంది. ప్రతిచోటా ఇదే మాదిరి తప్పుల తడకలతో ఆ ప్రక్రియను సాగిస్తే ఈసీ దేశ ప్రజల దృష్టిలో మాత్రమే కాదు... ప్రపంచ దేశాల ముందు కూడా పలచనవుతుంది. ఓటర్ల జాబితాలో చేరటానికి విధించిన గడువును పొడిగించుకుంటూ పోతే మొత్తం ప్రక్రియ గందరగోళంగా తయారై, తుది జాబితా ఖరారు సమస్యాత్మకమవుతుందంటున్న ఈసీ వాదనల్లో నిజం లేకపోలేదు. కానీ అందుకు బాధ్యత వహించాల్సింది తాను కాదా? అసలు ఎవరూ కోరకుండానే చివరి నిమిషంలో ఈ పెనుభారాన్ని నెత్తిన వేసుకున్నదెవరు? ఈసీ ఆత్మపరిశీలన చేసుకోవాలి.

## ఎట్ల నమ్ముతరు?



దశాబ్దాల పాటు దేశాన్ని, రాష్ట్రాల్ని ఏలిన కాంగ్రెస్ పార్టీ చాలా సందర్భాల్లో అప్రజాస్వామికంగా, రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించిన తీరు చరిత్రలో సుస్పష్టం. ఉమ్మడి ఏపీ విషయానికొస్తే రాష్ట్ర పాలనను ఎప్పుడూ ఆంధ్రుల చేతుల్లో పెట్టి ఆ పార్టీ తెలంగాణను ఎంత నిర్లక్ష్యం చేసిందో తెలిసిందే. వద్దు వద్దు అన్నా వినకుండా తెలంగాణను ఆంధ్రులతో ముడివేసింది కాంగ్రెస్సే. తొలి, మలి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాల్లో జరిగిన అన్ని నష్టాలకు కారణం కాంగ్రెస్సే. 1973-78 మధ్యకాలంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉన్న జలగం వెంగళరావు నక్సలైట్ ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణచివేశారు. ఆ కిరాతకానికి బలైనవారిలో తెలంగాణ బిడ్డలే ఎక్కువ. 1977 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెంగళరావుకు పోటీగా సత్తుపల్లిలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు నిలబడ్డారు. అది కేవలం వెంగళరావు ప్రజా ఉద్యమాల అణచివేతకు నిరసనగా చేసిన పోటీయే. ఆ ఎన్నికల్లో కాళోజీ తరపున ప్రచారం చేయడానికి శ్రీశ్రీ సహా ఎందరో రచయితలు, కళాకారులు సత్తుపల్లిలో మకాం వేశారు. ఇప్పుడు అదే కాంగ్రెస్ ప్రభుత్వం అదే కాళోజీ పేరిట ఇస్తున్న పురస్కారాన్ని తెలంగాణ ప్రగతిశీల రచయితలు అందుకుంటున్నారు. ఆనాటి ఎన్‌కౌంటర్లపై విచారణకు ఊర్లలోకి వచ్చిన నిజ నిర్ధారణ కమిటీల్లో పాల్గొన్నవారు ఇప్పుడు కాంగ్రెస్ నుంచి పదవులు, అవార్డుల కోసం ఆశపడుతున్నారు. తెలంగాణ మేధావిగా, హక్కుల నేతగా కోదండరాం గతంలో కాంగ్రెస్‌ను నిలదీసినవారే. రాజకీయాల్లోకి వచ్చిన ఆయన సొంత పార్టీ పెట్టుకొని గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నారు. చివరకు టికెట్ల విషయంలో కాంగ్రెస్ ఆయనకే మొండిచె య్యిచ్చింది. ఇంతకాలం ఓపిగ్గా కాంగ్రెస్‌తో కలిసి తిరుగుతున్నందుకు ఆయనకు ఎమ్మె ల్సీ పదవి దక్కింది. ఈ మధ్య దాన్ని సుప్రీంకోర్టు లాగేసుకున్నప్పుడు ఆయనను నెటిజన్లు సెటైర్లతో ఆడుకున్నారు. ఈసారి ఆయనతో పాటు వివాదాస్పదుడైన అజారుద్దీన్ ఎమ్మెల్సీ అవుతున్నారు. అయితే, ఇలా కాంగ్రెస్ చేతిలో తెలంగాణ మేధావులు ఆటబొమ్మలుగా మారిపోతున్నారు. ఈ నెల 9న జరగబోయే దేశ ఉప రాష్ట్రపతి ఎన్నికలో బీజేపీ అభ్యర్థికి పోటీగా తెలంగాణకు చెందిన ఓ న్యాయకోవిదుడు నిలబడ్డారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదవీ విరమణ చేసిన ఆయన నిష్కల్మష ప్రజా పక్షపాతి. రాజ్యాంగం పట్ల అపారగౌరవమున్న వ్యక్తి. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వేదికలెక్కి తన గొంతును స్పష్టంగా వినిపించే వక్త, మేధావి. సోనియాగాంధీ, తదితర కాంగ్రెస్ పెద్దలు వెంట రాగా ఆయన నామినేషన్ పత్రాలు సమర్పించారు. కూటమి నుంచి వెళ్లిపోయిన ఆప్ కూడా మద్దతివ్వడంతో తాను ప్రతిపక్షాల అభ్యర్థిగా మారిపోయానని సంతృప్తి ప్రకటించారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఈ ఎన్నికల్లో తన పోటీ అని ఆయన స్పష్టం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రధాన పక్షంగా ఏర్పడ్డ కూటమి అభ్యర్థికి ఓట్ల కోసం ప్రజాస్వామ్యవాదులందరూ తీవ్రంగా శ్రమిస్తున్నారు. అందరికీ నిజాయితీపరుడైన అభ్యర్థి కనబడుతున్నారు. ఆయన వెనుక హస్తం ఉందన్న విషయం అప్రాధాన్యమైంది. రాజ్యాంగాన్ని సొంత ప్రయోజనానికి వాడుకొని ఎమర్జెన్సీతో దేశంలోని ప్రజాస్వామ్యాన్ని కర్కశంగా తొక్కేసిన కాంగ్రెస్‌కి మద్దతుగా నిలబడ్డారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఉంటే తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా వీరినే నిలబెట్టేదా? అంటే ఔనని ఒక్కరూ అనకపోవచ్చు. తమ చెప్పుచేతల్లో ఉండే పార్టీలోని ఓ సీనియర్‌కు ఈ పదవిని కట్టబెట్టేవారు. గెలిచే అవకాశం లేని చోట రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ ముసుగు వేసుకొని కాంగ్రెస్ నీతులు వల్లిస్తున్నది. తోడుగా నిజాయితీపరులను వాడుకుంటున్నది. కేంద్రంలో మతతత్వ పార్టీ అధికారంలో ఉన్నందున ప్రజాస్వామ్యవాదులకు దేశానికి అవసరమైన పార్టీగా కాంగ్రెస్ కనబడుతున్నది. అయితే కష్టాల్లో ఉన్న ఆ పార్టీ గట్టెక్కేందుకు రాజ్యాంగ జపం చేస్తున్నది. ఇది పులి పశ్చాత్తాపం లాంటిదే. పార్టీల తోకలు వదిలేసి మేధావులు ఎప్పటి మాదిరి ప్రజలను చైతన్యవంతులను చేసే పనిలో పడితే అందరికీ మంచిది.

## తెలంగాణ ప్రజల జీవధార



అష్ట అమాత్యుల గుంపు నాలుగు దిక్కుల నుంచి ఏకోన్ముఖ దాడి సల్పుతున్నది. ద్యూతస్థలిలో హరీశ్‌ను అభిమన్యుని చేసి, తెలంగాణ బాపు కేసీఆర్‌ను దోషిగా చూపాలనే వ్యూహం వాళ్లది. కానీ ఆయన అర్జునుడై వాగ్బాణాలు ఇడుస్తున్నడు. కీలెరిగి వాతలు పెడుతున్నడు. స్పీకర్ సార్.. స్పీకర్ సార్ మా గొంతు నొక్కకండి సార్' అని వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నడు. 'ఆనాడు కాళేశ్వరం మీద కేసీఆర్ ప్రజెంటేషన్ ఇస్తే మా ఉత్తమ్ మేం ప్రిపేరైరాలే అని పోయిండు' అంటూ ప్రత్యర్థులను కవ్విస్తున్నడు. 'మహారాష్ట్ర పరీవాహకం నుంచి సాంకేరి వాగు.. మట్టాపూర్ వాగు.. గొల్లపల్లి వాగు.. లంక చెరువు వాగు.. మేడారం వాగు' అని ఒక్కొక్క వాగు లెక్క చెప్పుకొంటూ చుక్కలు చూపిస్తున్నడు. 'ఉమాభారతి ఉత్తరం తప్పు సదివి సభను తప్పుదోవ పట్టించినందుకు ముఖ్యమంత్రి సభకు క్షమాపణ చెప్పాలి' అని డిమాండు చేస్తున్నడు. అది కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ రిపోర్టు మీద అసెంబ్లీలో చర్చ. మా అమ్మ రామతార టీవీలో తలపెట్టింది. పొద్దంత కాయకష్టం చేసి పొద్దుగూకంగనే ఇంత తిని మలుచుకొని పడుకునే మనుషులు. ఆదమరుపు యాళ్ల నిద్రకాచి హరీశ్‌రావు చెప్పే ముచ్చట వింటున్నది. బోరింగ్ దగ్గర నీళ్ల కొట్లాట, వెనుకటికి మా చిన్నాయిన పొంటె తప్పి పొలానికి నీళ్లు మలుపుకొన్నప్పుడు వచ్చిన లొల్లి తప్ప మరే నీళ్ల గొడవలు తెల్వని మా అమ్మకు కాళేశ్వరం ప్రాజెక్టు పంచాయితీ మీద మనసు పెట్టడం నాకు పెద్దగా ఆశ్చర్యం అనిపించలేదు. ఇవాళ కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ పల్లె ప్రజల జీవధార. జన జీవనంతో ముడిపడిన జీవనాడి. సూర్యాపేట జిల్లాలో ఓ మారుమూల పల్లె కర్విరాల కొత్తగూడెం మా ఊరు. అదేరోజు ఊరికి పోయిన. నన్ను చూసి 'ఇప్పుడే వత్తున్నవ బిడ్డ' అని పలకరించింది. 'కాళ్లు కడుక్కో' అని చెప్పి మళ్లీ టీవీ మీదికి మళ్లింది. హరీశ్‌రావు మాటలు అట్లనే ఉంటయి. అమ్మలక్కలు తీర్వాటుగా కూర్చొని ముచ్చట పెట్టినట్టు.. మర్మం ఎరిగిన మనిషి ఇగురం చెప్పినట్టు వినసొంపుగ ఉంటుంది. నేను కాళ్లు కడుక్కోను జాలారు దగ్గరకు పోయిన. గోలెం మంచి జలకళతో ఉన్నది. 50 ఏండ్ల కిందటి గోలెం అది. 7 బిందెల నీళ్లు పడుతయి. అప్పట్లో ఈ గోలెం నిండాలంటే పెద్ద జీవన పోరాటమే చేసేవాళ్లం. 2,800 ఓటర్లు ఉన్న మా ఊరికి గొంతు తడిపే బోరింగులు రెండో మూడో ఉండేవి. ఒకటి బోరింగ్ యాదగిరి అన్న ఇంటి ముందర ఉండేది. సగం ఊరుకు ఈ బోరింగే ఆదెరువు. నిజానికి యాదగిరి అన్న ఇంటి పేరు వర్దెల్లి. ఆయన ఇంటి ముందే బోరింగు ఉంది కాబట్టి ఆయన బోరింగు యాదగిరి అయిండు. కోడికూత పొద్దుకే మూడు నాలుగు వందల మంది బిందెలు పట్టుకొని బోరింగు చుట్టూ మూగేవాళ్లు. మనిషి వంతుకు ఒక్క బిందె. మా నాయన, అన్న, నేను కలిసి మేం ఐదు మందిమి. నాకు తెలిసి మా చెల్లె రమాదేవిది నీళ్లు మోసే వయసు కాదు కానీ.. వంతు కోసం మా అమ్మ ఆమెను నిద్ర మొఖం మీదనే లేపి తీసుకొచ్చి బోరింగు దగ్గర కూర్చోబెట్టేది. ఏగిలువారంగ లేసి, బువ్వలు ఉడికే యాళ్ల వరకు తన్లాడితే 10-12 బిందెల నీళ్లు దొరికేది. 7 బిందెల తోటి గోలెం నింపి, ఐదు నిండు బిందెలు ఓరకు దింపేవాళ్లం. నీళ్ల కోసం ఆత్రపడ్డోళ్లు జుట్లు జుట్లు పట్టుకునే సీన్లు రోజు రెండు మూడుకు తగ్గవు. ఊరికి భూమి ఉంది. కానీ, సాగు నీళు ఉండేవి కావు. ఊరంచుకు కొత్త చెరువు. ఊరెమ్మడి పెద్ద గుట్ట. గుట్ట దాటితే తాటివనం. వనం ఆవల కర్విరాల చెరువు. ఊరు బతుకంతా పెద్దగుట్టతోటే ముడిపడి ఉండేది. మలినం కడుక్కోవటానికి తప్ప ఆ చెరువులతో మాకేం పని పడదు. ఊరి ఒడ్డెర్లు పెద్ద గుట్టకు రాళ్లు కొట్టి అమ్ముకొని పొట్టబోసుకునే వాళ్లు. ఊర్లో యాదవ కుటుంబాలు ఎక్కువే. గొర్రెల మందలు పెద్దవే. వానకాలం గుట్టదడెకు గొర్రెలు మేపేవాళ్లు. కాలం మారితే మందలను తోలుకొని ఏండ్లకేండ్లు మన్యం పోయేటోల్లు. ఇతర జాతులు ఊరిడిసి బతుకపోయేవాళ్లు. నా తరం, నాకంటే ముందుతరం బతుకుదెరువు వెతుక్కుంటూ ఊరు విడిచి వచ్చిన వాళ్లమే. అటువంటి మా ఊరులో ఇప్పుడా పరిస్థితి లేదు. కృష్ణా బేసిన్‌లోని పాలేరు నది నుంచి మిషన్ భగీరథ నీళ్లొచ్చినయి. తెల్లారకముందే సంపు నింపుతున్నయి. మా అమ్మ కాళ్లను, మా ఇంటి ముంగిటిని తడుపుతున్నయి. కేసీఆర్ బాపు గోదావరి రెక్క పట్టుకొని మా పెద్దగుట్ట దాటించి ఊరి పొలిమేర్ల వదిలేసినట్టు తల్లి గోదావరి తరలివచ్చింది. పంట పొలాలను తడిపింది. నిన్నామొన్నటి దాకా మా ఊరు కోనసీమను తలపించేది. కోనసీమలో కొబ్బరిచెట్లు పెరిగితే, మా ఊరుకు తాటివనం వన్నెలద్దింది. మా నాయిన చెరువులో గాలం వేసి కొరమీను పట్టడంలో దిట్ట. ఏడాదిలో కనీసం 200 రోజులు ఇంట్లే చేపల కూర ఉంటుంది. కాళేశ్వరం నీళ్లు వచ్చిన తర్వాత మా అయ్య గాలానికి తిరుగులేదు. మిషన్ భగీరథ వచ్చాక మా అమ్మ గోలెం ఖాళీ లేదు. సూర్యాపేట జిల్లా టెయిల్ ఎండ్ ప్రాంతం. కృష్ణానది ఉపనది పాలేరు పరీవాహకం కిందకు వస్తుంది. కానీ, పాలేరు నది దిగువకు ఉంటే సూర్యాపేట జిల్లా దాని గ్రామాలన్నీ ఎగువకు ఉంటాయి. భౌగోళికంగా పాలేరు నీళ్లు సూర్యాపేటకు అందవు. కేసీఆర్ ఈ ఆలోచన చెప్పే ఎస్సారెస్పీ నుంచి గోదావరి నీళ్లు మళ్లించి టెయిల్ ఎండ్ గ్రామాల వరకు సాగునీరు పారించిండు. 2.13 లక్షల ఎకరాలకు కాళేశ్వరం నీళ్లు అందించిండు. 'కాళేశ్వరం బ్యూటిఫుల్ ప్రాజెక్టు.. కేసీఆర్ సంకల్పానికి చెరగని సంతకం%ొ% ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నయి కాబట్టి ఘోష్ నివేదిక వచ్చింది. మనకు అర్థం కావటం లేదా? ఎవరు ఉసిగొల్పితే ఈ నివేదికలు వస్తున్నయో' అని హరీశ్ నిప్పులు చెరుగుతున్నడు. హరీశ్‌రావు చర్చ ముగిసింది. మా అమ్మ నా దిక్కు తిరిగింది. 'కాళేశ్వరం పంచాతి ఏంది బిడ్డ' అని అడిగింది. 'ఇంతసేపు విన్నవు. మళ్లీ నన్ను అడుగుతున్నవ్. మరి నీకేం అర్థమైందని నిద్రగాచి టీవీ చూస్తున్నవు?' అని ఎదురు ప్రశ్న అడిగిన. 'అదేగాని.. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం పూలు కూలిపోయిందని రేవంత్‌రెడ్డి అంటున్నడు గనీ. ఎట్టయిందని సెన్నపట్నపోన్ని పిలిపించి సూయింస్తే.. ఆయన అన్ని తప్పుతప్పులు రాసిచ్చిండు అని అరిశ్‌రావు చెప్తున్నడు. (మా దగ్గరి గ్రామీణులు పొరుగు రాష్ట్ర వాసి ఎవరైనా సెన్నపట్నపోడు అనటం రివాజు) కాళేశ్వరం నీళ్లు పొయ్యలేదని ఆనికి ఈనికి సూపుడు ఎందుకు? సక్కగ కొత్త చెరువు కట్టమించి మనింటికి పట్టుకొచ్చి ఆ.. గోలెం, మీ అయ్య గాలం చూపిస్తే కాళేశ్వరం నీళ్లు పోసిందో? పొయ్యలేదో? తెలిసిపొద్ది' అని అమాయకంగా చెప్పింది. నీళ్లు పారించాలే, రైతుకు తోడుండాలనే తపన ఉన్నవారికి అమ్మ తత్వం బోధపడుతుంది. కానీ, ఆనవాళ్లు చెరిపేయాలని, సారు గొంతు నొక్కి తెలంగాణ వనరులు గురుదక్షిణ కింద ఆంధ్రకు మళ్లించాలనే తలంపుతో ఉన్నవాళ్లకు ఏం అర్థమవుతుందనే నిర్వేదం ఆవహించగా.. ఇంత తిందామని కూర్చున్నం.

## రియల్ ఎస్టేట్ వ్యాపారులను విఎంఆర్డిఎ అదుపు చేయాలి::సూరిశెట్టి



అక్షర విజేత అనకాపల్లి: అనకాపల్లి లొ సౌత్1, సౌత్2 కలిపి సుమారు 1100 ఎకరాలు ఆవఖండం అని పిలుస్తారని, రియల్ ఎస్టేట్ వ్యాపారుల చర్యలు వలన రైతు పండిన పంట ఇంటికి తెచ్చే దారులు మూసుకు పోయేపరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయని దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని రైతు సంఘం నాయకుడు సూరిశెట్టి రమణ అప్పారావు అధికారులను కోరారు,ఈ సందర్భంగా పులి కాలువ డైరెక్టర్లు పిళ్లా కొండయ్య నాయుడు, సూరిశెట్టి ఈశ్వర రావు నీటిపారుదల శాఖ ఏఇ రూపా కు వినతి పత్రం అందజేశారు,ఆవఖండం లో రైతులు పండించిన వరిదాన్యంపశుగ్రాసం ట్రాక్టర్లు ద్వారా గతంలో ఇల్లకు వచ్చేవని,యిప్పుడు రియల్ ఎస్టేట్ వ్యాపారంలొ భాగంగా వెంచర్స్ వేయటంతో దారులు మూసుకు పోయి ట్రాక్టర్లు తిరగలేని పరిస్థితులు నెలకొంటున్నాయని వాపోతూ పండిన పంట ఎలా తీసుకురావాలని అధికారులను ప్రశ్నించారు,రైతులు శ్రేయస్సు కోసం, రియల్ ఎస్టేట్ వారికి అనుమతులు యిచ్చేటప్పుడు కాలువలకు యిరుప్రక్కల దారితో సెట్‌బాక్స్ వదిలే విధంగా యివ్వాలని కోరారు.ముఖ్యంగా %ఎవీ=ణూ% వుడా అదికారులు చర్యలు తీసుకోవాలని ఇకముందు రైతులను అనకాపల్లి పట్టణాన్ని యిబ్బందులకు గురిచేసె అనుమతులు ఆపాలని రమణ అప్పారావు విజ్ఞప్తి చేశారు.చేయకుండా ఎన్ని నెలలు,రోజులు వార్తలు పంపిస్తారు

## కాలవలు కలవర్టులను సైతం ఆక్రమిస్తున్న పట్టించుకోని గోపవరం రెవెన్యూ అధికారులు

### ప్రభుత్వ స్థలాలు కబ్జా అవుతున్న ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమైన చర్య. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ డిమాండ్



అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో: గోపవరం మండలం గోపవరం గ్రామ పొలం సర్వేనెంబర్ 1665 లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) గోపవరం మండల సమితి ఆధ్వర్యంలో పర్యటించడం జరిగింది. ఈ పర్యటన కార్యక్రమాన్నిదేశించి భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వి. వీరశేఖర్ మాట్లాడుతూ.... గోపవరం మండల పరిధిలోని కాలవలు కలవర్టు మరియు ప్రభుత్వ స్థలాలు యదేచ్ఛగా కబ్జారాయలు కబ్జా చేస్తున్న పట్టించుకోని రెవెన్యూ అధికారులు తీరు చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో సెంచరీ ఫ్యాక్టరీ భూములు ఇచ్చినటువంటి



వారికి అప్పటి రెవెన్యూ అధికారులు లాటరీ పద్ధతి ద్వారా వారికి భూములు కేటాయించడం జరిగింది ఆ భూములు ఎవరు అమ్మకూడదు కొనకూడదని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ కొంతమంది రియల్ ఎస్టేట్ దారులు ఆ భూములు కొనుగోలు చేసి ఆ భూములు పక్కనే ఉన్నటువంటి కాలువలను కలవర్టుల ను ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి పక్కనే ఉన్నటువంటి వారికి లక్షలాది రూపాయలకు అమ్మకాలు కొనుగోలు చేస్తున్నారని ఆయన అన్నారు. అలా చేయడం వల్ల నేషనల్ హైవే రోడ్ 67 పక్కనే పెద్ద ఫారెస్ట్ ఉండడం కారణంగా వర్షాకాలంలో ఆ ఫారెస్ట్ నుండి పెద్ద ఎత్తున నీరు ప్రవహించే అవకాశం ఉంది ఈ కబ్జాదారులు ఆ కాలువలు బూర్చి వేయడం వలన పెద్ద ఎత్తున వచ్చిన నీరంతా రోడ్డుపైన నిలిచే అవకాశం భారీగా ఉంటుంది అలాంటి పరిస్థితుల్లో వాహనాల రాకపోకలకు తీవ్రమైన ఇబ్బంది కలిగే అవకాశం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి కబ్జా గురి అయినటువంటి ఆ స్థలాల దగ్గరికి వెళ్లి తక్షణమే చర్యలు తీసుకుని కబ్జాకు గురైనటువంటి స్థలాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పి వి రమణ గోపవరం మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య శాఖ కార్యదర్శి ఎన్ ఓబులేసు కమిటీ సభ్యులు సుబ్బరాయుడు ఓబులమ్మ శివ పెంచలయ్య వెంకటేష్ లచ్చమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.రాయవరంలో వరి సేద్యానికి 463 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ

**మండల వ్యవసాయ అధికారిని తోట సౌజన్య**

**మండలంలో సాధారణ వరి విస్తీర్ణం 8652 ఎకరాలు కాగా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో 4125 ఎకరాలలో వరి నాట్లు**



అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట : అక్షర విజేత నక్కపల్లి/ఎస్.రాయవరం : తాజా ఖరీఫ్ సీజన్ లో ఎస్.రాయవరం మండల వ్యాప్తంగా వరి సేద్యానికి 463 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరాచేసినట్లు మండల వ్యవసాయ అధికారిని తోట సౌజన్య తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత తలెత్తిన నేపథ్యంలో మండలంలో యూరియా సరఫరా, వరి విస్తీర్ణ వివరాలను మండల వ్యవసాయ అధికారిని సౌజన్య గురువారం విజేత న్యూస్ ప్రతినిధికి అందజేశారు. మండలంలో సాధారణ వరి విస్తీర్ణం 8652 ఎకరాలకు గాను ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో వర్షాలు ఆలస్యం కావడం వలన ఇప్పటివరకు 4125 ఎకరాల్లో వరి ఉడుపులు జరిగినట్లు తెలిపారు.ఇప్పటి వరకు ఈ ఖరీఫ్ లో రైతులకు 445 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు తెలిపారు. ఇందులో మండల వ్యాప్తంగా గల 20 రైతు సేవా కేంద్రాల ద్వారా 209 టన్నులు,ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ( పిఎసిఎస్) ద్వారా 30 టన్నులు మన గ్రోమోర్ సెంటర్ సహా మండలంలో మనుగడలో ఉన్న నాలుగు ప్రైవేట్ ఎరువుల దుకాణాల ద్వారా 224 టన్నుల యూరియా సరఫరా చేసినట్లు ఏవో సౌజన్య తెలిపారు. మండలంలోని రైతు సేవా కేంద్రాల వద్ద ఇంకా 18 మెట్రిక్ టన్నుల మేర యూరియా బఫర్ స్టాకు ఉండగా రెండు రోజుల్లో అవసరం మేరకు రైతులకు యూరియా సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్ అంతానికి వరి రైతులకు మరో 150 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా వారం రోజుల్లోగా మండలానికి 90 టన్నుల వరకు యూరియా సరఫరా కానున్నట్లు తెలిపారు.ఇందులో మండలంలోని రైతు సేవా కేంద్రాల ద్వారా 60 మెట్రిక్ టన్నులు, అడ్డరోడ్డులో గల మన గ్రోమోర్ కేంద్రం ద్వారా 30 టన్నుల యూరియా సరఫరా చేస్తారని తెలిపారు. మిగతా 60 మెట్రిక్ టన్నుల యూరియా కూడా రైతుల అవసరం మేరకు మండలంలోని రైతు సేవా కేంద్రాలకు రప్పించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సీజన్ లోక్ వరి రైతులకు యూరియా కొరత లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారిని తోట సౌజన్య తెలిపారు.

## ఘనంగా గణనాధుని నిమజ్జన మహోత్సవం



అక్షర విజేత మెంటాడ: తొమ్మిది రోజులు ఘనంగా పూజలు నిర్వహించి ఈనెల 7 ఆదివారం చంద్రగ్రహణం ఉన్నందున గణనాధుని నిమజ్జన కార్యక్రమం మండలంలో ప్రతి గ్రామంలోనూ ఒక పండగ వాతావరణం లో జరుపుకుంటున్నారు. ఈ క్రమంలో మండల కేంద్రమైన మెంటాడ గద్ది చెట్టు వద్ద గ్రామ ప్రజలు విఘ్నాలను బాపే వరసిద్ధి వినాయకుని పూజలు గ్రామ పురోహితులైన శ్యాంబాబు పంతులు గారిచే ప్రతిరోజు షోడశోపచార, అష్టోత్తర శతనామావళి తో ధూప దీప నైవేద్యాలతో పూజించి తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. స్వామి వారి మండపం ముందు శివలింగం ఆకారంలో దీపోత్సవాన్ని నిర్వహించి దీప ధూప నైవేద్యాలు సమర్పించారు. గురువారం గ్రామ పురోహితులు లంబోదరుడి విగ్రహానికి స్వస్తి మంత్రంతో పూజలు నిర్వహించి మేల తాళాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామ పురవీధులలో ఘనంగా ఊరేగించి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. మరుచటి రోజు శుక్రవారం అన్నదాన సమారాధన నిర్వహించనున్నట్లు వరసిద్ధి వినాయక కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, పెద్దలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యనమల రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసిన భద్రకాళి టైల్స్, మార్బుల్, గ్రానైట్ సంక్షేమ సంఘం సభ్యులు....





అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గ నేత యనమల రామకృష్ణను తుని, పాయకరావుపేట శ్రీ భద్రకాళి టైల్స్, మార్బుల్, గ్రానైట్ సంక్షేమ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘ ప్రతినిధులు తమ సమస్యలు, అభ్యర్థనలు ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కావాలని కోరారు. ఈ సందర్భంగా యనమల రామకృష్ణ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నాగం సన్యాసిరావు, సంఘం ప్రెసిడెంట్ వెలగా శ్రీనివాసరావు, సంఘం ఉపాధ్యక్షులు దాసరి విజయ్, జాయింట్ సెక్రెటరీ సిద్ధాన సతీష్, కోశాధికారి గర్లంక శివ, నెంబర్స్ విశ్వనాథుల ప్రకాష్,పి. సూర్య కిరణ్ (నాని), గోపి, మణిలోవకృష్ణ, జవాదుల శ్రీను, రామకృష్ణ, లోవరాజు, కరుణ, గుర్రం బాబ్జి, దొరబాబు, కన్న, కోటి, సంఘానికి చెందిన పలువురు సభ్యులు పాల్గొన్నారు.

## అల్లిపూడి రెవిన్యూ గ్రామంలో పొలంబడి కార్యక్రమం...

వ్యవసాయ శాఖ ఏవో చంద్రశేఖర్.



అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం అల్లిపూడి రెవిన్యూ గ్రామంలో పొలంబడికార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు కె.జె.చంద్రశేఖర్ మాట్లాడుతూ పొలమును పరిశీలించి శత్రు పురుగులు మరియు మిత్ర పురుగులు ఎన్ని ఉన్నాయి చూసుకొని దాని నిష్పత్తి బట్టి పురుగు మందులు వాడాలి అని చెప్పారు. అలాగే డాట్ సెంటర్ శాస్త్రవేత శర్మ,పెద్దాపురం వాళ్ళు మాట్లాడుతూ వరిలో వచ్చే తెగుళ్లను మరియు పురుగులకు ఏ మందులు వాడాలో రైతులకు తెలియపలచినారు. ఈ కార్యక్రమం లో ఏడిఏ మాట్లాడుతూ మండలం లో ఉన్న అన్ని రైతు సేవ కేంద్రాలకు 2 రోజుల లోపు యూరియా వస్తుంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు జగ్గ అప్పారావు , సురేష్ , విఏఏలు, వి హెచ్.ఏ.లు,ఎం పిఈఓలు మరియు గ్రామ నాయకులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బడేవలసలో లింగాల గెడ్డ గండిని పరిశీలించిన టిడిపి నాయకులు

**సందర్శించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు**

**20 ఎకరాల్లో వరి పంట నీట మునిగింది**

**దిక్కుతోచని స్థితిలో రైతన్నలు**



అక్షర విజేత మెంటాడ: మండలంలోని లింగాల గెడ్డకు గండిపడి సుమారు 20 ఎకరాలలో వరి పంట నీట మునిగింది. కొద్ది రోజులుగా కురుస్తున్న మోస్తారు నుంచి భారీ వర్షాలకు గట్టు తెగి గెడ్డ నీరు దిగువనున్న వరి పొలాల్లోకి మోకా లోతున చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మెంటాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగావెంకట్రావు మాట్లాడుతూ గండి వల్ల పంటలు నష్టపోయే పరిసితి నెలకొనడమే కాకుండా ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాయని గుర్తించారు. టిడిపి ఎప్పుడు ప్రజల పక్షాన నిలుస్తుందని. రైతుల సమస్యను పరిష్కరించకపోతే పెద్ద నష్టం వాటిల్ల అవకాశం ఉందని ఈ విషయం గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి గారికి తెలియజేశామని. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో సంప్రదించి చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు గద్ద అన్నవరం, గొర్లె ముసలి నాయుడు, పెద్ద మేడపల్లి ఎంపీటీసీ రెడ్డి ఎర్రి నాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## సియా ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే -చిర్రి బాలరాజు





అక్షర విజేత కొయ్యలగూడెం: కొయ్యలగూడెం మండలం పొంగుటూరు గ్రామంలో సియా ఫిల్లింగ్ స్టేషన్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తో కలిసి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి దిశగా ఇలాంటి సౌకర్యాలు ఏర్పడటం సంతోషకరమని తెలిపారు. ప్రజలకు మరింత సౌకర్యం కలిగేలా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జనసేన మండల అధ్యక్షుడు తోట రవి, పట్టణ అధ్యక్షుడు మాదేపల్లి శ్రీనివాస్, బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రమ కిషోర్, పార్లమెంట్ ఇంచార్జ్ కృష్ణ ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలా కిషోర్, మండల బిజెపి అధ్యక్షుడు గొలిశెట్టి శ్రీనివాస్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగి కుటుంబానికి చేయూత

**రూ. లక్ష ఆర్థిక సహాయం అందజేత**

**సమాచార శాఖ కమిషనర్ దాతృత్వం**



అక్షర విజేత మంగళగిరి: ఎన్ని కోట్ల ఆస్తులు ఉన్నా, సహాయం చేసే గుణం ఉండటమే అన్నింటికీ మించిన ఆస్తి అన్న చందాన సమాచార శాఖ కమిషనర్ చావలి సునీల్ దాతృత్వాన్ని మరో సారి.చాటుకున్నారు. సమాచార శాఖ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగి చనిపోగా, సదరు ఉద్యోగి కుటుంబ దిన స్థితిని గమనించిన సమాచార కమిషనర్ స్పందించి, తన నెల వారి జీతం నుంచి రూ. లక్ష ఆర్థిక సహాయంగా అందజేశారు. వివరాల్లోకి వెళితే.అంబేద్కర్ కోనసీమ జిల్లా, పుల్లేటికూరు గ్రామానికి చెందిన బీరా రాముడు, సత్యవతి దంపతుల ఏకైక కుమారుడు బి. ధనరాజ్. మంగళగిరి మండలం చినకాకాని పరిధి జాతీయ రహదారి వెంబడి గల కార్యాలయంలో సబార్డినేట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. దురదృష్టవశాత్తు 20 నవంబర్ 2024 న గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందాడు.ఇతనికి 11 మే 2024 న శృతి తో వివాహం జరిగింది. ధనరాజ్ అకాల మరణ సమాయానికి అతని భార్య నాలుగు నెలల గర్భవతిగా ఉంది.అయితే ధనరాజ్ మరణించిన నాటి నుంచి వారి కుటుంబం ఆర్థికంగా వెనుకబడింది. ఈ విషయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ చావలి సునీల్ దృష్టికి రావడంతో ఆయన ఛాంబర్ కు గురువారం ధనరాజ్ కుటుంబ సభ్యులను పిలిపించారు. మీడియా సమక్షంలో ధనరాజ్ కుటుంబానికి లక్ష రూపాయల నగదును సాయం అందజేశారు. భవిష్యత్తులో ఆ కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని కమీషనర్ చావలి సునీల్ హామీ ఇచ్చారు.కొద్ది నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తన వద్ద పని చేసే డ్రైవర్ మృతి చెందగా ఆ డ్రైవర్ కుటుంబానికి చావలి సునీల్ రూ.4 లక్షలు సేకరించి ఆ నగదును బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. అదే తరహాలో ప్రస్తుతం మరో ఉద్యోగి కుటుంబానికి సాయం అందించి ఆదుకొని అండగా నిలిచారు.

## తాడేపల్లి పట్టణంలో మహా గణపతి అన్నదానం





అక్షర విజేత తాడేపలి: వినాయక చవితిని పురస్కరించుకొని తాడేపల్లి పట్టణంలో మహా గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహం వద్ద గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీఎంఎస్ఐడీసీ) చైర్మన్ జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు గారు హాజరై గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. మహా గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ,అన్నదాన కార్యక్రమం నిర్వహించడంఅభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వతం మధుసూదన్ రావు, ఎంటీఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, ఎంటీఎంసీ కార్యదర్శి %డ% మంగళగిరి శివాలయం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు తిరుమలశెట్టి మురళీకృష్ణ, ఎంటీఎంసీ కార్యదర్శులు బళ్ళ ఉమామహేశ్వరావు, మేక నాని, తాడేపల్లి పట్టణం 19 వార్డు అధ్యక్షులు దినేష్ చక్రవర్తి, జనసేన నాయకులు చిట్టెం అవినాష్, జొన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోటనందూరు శ్రీ శిరిడి సాయి ఆలయంలో ప్రతి గురువారం అన్నసంతర్పణ....





అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం, కోటనందూరు మండలం,కోటనందూరు గ్రామంలో రాజులు వీధిలో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారము ప్రత్యేక పూజలు ఉదయం 6 గంటలకు మధ్యాహ్నం 12 గంటలకు హారతి కార్యక్రమాలు క్రమంగా జరుగుతుంటాయి. ఈ ఆలయానికి అనేకమంది భక్తులు వచ్చి సాయిబాబాను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తారు అలాగే ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమాలు జరుగుతుంటాయి. ఈ ఆలయానికి చైర్మన్ గా మామిడి అప్పారావు వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత 19 సంవత్సరంల నుండి శ్రీ షిరిడి సాయిబాబా కి విశేష పూజలు చేస్తున్నామని ప్రతీ గురువారం ఉదయం 6 గంటలకు మధ్యాహ్నం 12 గంటలకు హారతి ఇచ్చి అన్న ప్రసాద వితరణ చేస్తామని తెలియజేశారు. సేమియా కేసరి, పులిహోర, పప్పు ,సాంబారు, అన్నం, సుమారు 500 మందికి పంపిణీ చేస్తామని తెలియజేస్తూ, ప్రతి గురువారం పంపనబోయిన శివన్నారాయణ, పంపనబోయిన నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పంపనబోయిన సీతారత్నం, కుమారి, చందక లోవతల్లి, దాడి గంగాదేవి సహాయపడతారని తెలియజేశారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.....

మాజీ ఎంపీపీ చిరంజీవి రాజు.



అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని మాజీ ఎంపీపీ దంతులూరి చిరంజీవి రాజా అన్నారు. కాకినాడ జిల్లా కోటనందూరు లో రైతులకు గడ్డి విత్తనములు, కాకి జొన్న విత్తనాలు, బొబ్బర విత్తనాలు పంపిణీ జరిగినది. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ చిరంజీవి రాజు, మాజీ సర్పంచ్ బోడపాటి సత్యనారాయణ లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే యనమల దివ్య ఆదేశాలతో మండల టిడిపి సీనియర్ నాయకుడు గాడి రాజబాబు, మండల టిడిపి పార్టీ ప్రెసిడెంట్ పోతల సూరిబాబు ల ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేశామని, కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విత్తనములు, ఎరువులు, సకాలంలో అందజేస్తుందని తెలియజేశారు. అలాగే గడ్డి, బొబ్బర, కాకి జొన్న విత్తనాలు సబ్సిడీపై రైతులకు ఇచ్చుటకు పశువుల ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈనెల 6వ తేదీ నుండి కాకరాపల్లి, కోటనందూరు గ్రామ రైతులకు యూరియా అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఎన్ మూర్తి, పంపబోయిన శివన్నారాయణ, హై స్కూల్ చైర్మన్ చందక శ్రీను, గ్రామ టిడిపి ప్రెసిడెంట్ అంకారెడ్డి రమణ, కొరుప్రోలు రఘునాథ్, చింతకాయల రవి, జనసేన నాయకుడు అల్లు రాజబాబు, నందిక చిన్నయ్య, అంకంరెడ్డి రమణ (కన్వీనర్)పంపనబోయిన నాగేశ్వరరావు, అంకంరెడ్డి జగన్నా యకులు, టిడిపి జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మురుగు లేని పల్లెలే కూటమి లక్ష్యం

ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్





అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) : మురుగులేని పల్లెలు నిర్మించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం పెద్ద తాడేపల్లి, చిన్న తాడేపల్లి, వెంకట్రావు పాలెం, అప్పారావుపేట అమృతపురం, లింగారాయుడు గూడెం, ఆరుగొలను, కుంచనపల్లి, గ్రామాల్లో మురుగు నీటి సమస్య పరిష్కరించే మ్యాజిక్ డ్రైన్ల పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే తో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లెలను పర్యాటక ప్రాంతాల మాదిరి సుందరంగా తీర్చిదిద్దడమే కూటమి ముందున్న ధ్యేయమని ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారంతో నియోజక అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గం లో గతంలో పాదయాత్ర చేసినప్పుడు నాతోపాటు అడుగులో అడుగు వేసినటువంటి గ్రామ ప్రజలు రోడ్లు సరిగా లేకపోవడం, రోడ్లమీద మరుగు నీరు నిలిచిపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చెప్పారన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుకుంటూ దానిలో భాగంగా మురుగు లేని పల్లెలుగా మన నియోజకవర్గాన్ని తీర్చిదిద్దాలని. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, తక్కువ ఖర్చుతో కూడిన మ్యాజిక్ డ్రైన్ లను మొట్టమొదటిసారిగా ప్రారంభించారన్నారు. ఒకప్పుడు డ్రైనేజీలు నిర్మించాలంటే ఎక్కువ ఖర్చుతో కట్టాల్సి వచ్చేదనీ గ్రామాల్లో ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో మ్యాజిక్ డ్రైన్లను తక్కువ ఖర్చుతో కట్టడానికి కూటమి ప్రభుత్వం సంకల్పించింది అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో జడ్పీ నిధుల నుంచి కూడా డ్రైనేజీలను కడతామన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మన జడ్పీ నుంచి కూడా గ్రాంట్లు తెచ్చుకొని ఈ సంవత్సరకాలంలోనే ఎన్నో అభివృద్ధి పనులు చేశారన్నారు. ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా ప్రజలు కూడా ఆయనకి సహకరిస్తున్నారు అని పేర్కొన్నారు.కార్యక్రమంలో అడపా ప్రసాద్, పరిమి రవికుమార్, పుల్లా బాబి, పరిమి సురేష్, పసుమర్తి సత్యనారాయణ, గోవిందు, పీతల బుచ్చిబాబు, పిల్లా రాంబాబు, వాడపల్లి సుబ్బరాజు,అధికారులతో పాటు కూటమి సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక



అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : చుంచులూరు ఎస్సీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొంతు రత్నయ్య జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. పాఠశాలల అభివృద్ధికి,విద్యార్థుల అభ్యున్నతికి వారు చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా అవార్డు రావడం పట్ల వారికి మండల విద్యాశాఖ అధికారులు తిరుపతయ్య,ధనలక్ష్మి,మండలంలోని ఉపాధ్యాయులు,బంధుమిత్రులు,గ్రామస్తులు,విద్యార్థులు తదితరులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. రాయణ, గోవిందు, పీతల బుచ్చిబాబు, పిల్లా రాంబాబు, వాడపల్లి సుబ్బరాజు,అధికారులతో పాటు కూటమి సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగునికి న్యాయం చేయండి



అక్షరవిజేత,రామకుప్పం: మండల పరిధిలోని బంధార్లపల్లి పంచాయతీ గిడ్డపల్లి గ్రామానికి చెందిన లేట్ మేలప్ప కుమారుడు శ్రీనివాసులు 30 సంవత్సరాలు పుట్టకు నుండి మానసిక వికలాంగుడిగా జీవిస్తున్నాడు ఇతనికి 275 రూపాయలు పింఛన్ నుండి 2021 సంవత్సరం నందు మార్చి వరకు 3000 పింఛను చొప్పున పొందాడు ఐదేళ్ల క్రితం అకాలంగా పింఛను నిలిపివేయడంతో న్యాయం కోసం వివిధ అధికారులను ప్రజాప్రతినిధులను ఆశ్రయించిన ఫలితం లేదు ఇతని మంచి చెడు 60 ఏళ్ల వయసున్న తల్లి ముని ఎంకమ్మ పోషిస్తుంది దళిత కుటుంబానికి చెందిన ఇతను ప్రభుత్వం ఇస్తున్నాయి పింఛన్తో జీవిస్తుండగా అకాలముగా నిలిపివేయడంతో దుర్భర జీవనాన్ని గడుపుతున్నాడు సంబంధిత అధికారులు స్పందించి ఈ మానసిక వికలాంగునికి 80% వికలాంగుడిగా ఉన్నట్లు సదరన్ సర్టిఫికెట్ పొందాడు అధికారులు పరిశీలించి ఇతనికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు

## ఆదివాసి గిరిజన హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలి

సర్పంచ్ పెట్టేలి దాసుబాబు,



అక్షర విజేత అరకులోయ: , అరకు నియోజకవర్గం ఎస్టీ కమిషన్ సభ్యులు కిల్లో సాయిరాం ని అభినందించిన కార్యక్రమంలో పెట్టెలి దాసుబాబు, మహాదేవ్ ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యుడిగా కిల్లో సాయిరాం ను తెదేపా ప్రభుత్వం నూతనంగా నియమించింది. ఈ సందర్భంగా కిల్లో సాయిరాం ని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం అరకులో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు మాట్లాడుతూ ఎస్టీ కమిషన్ సభ్యులుగా నియమితులైన సాయిరాం గారికి గిరిజనులందరి తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గిరిజన ప్రజలకు సాయిరాం కు సేవలందించే అదృష్టం లభించిందని తెలిపారు. గిరిజన చట్టాల పటిష్టంగా ఆదివాసి గిరిజన హక్కుల పరి రక్షణ విషయంలో కృషి చేయాలని ఆయనను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అరకు వేలి మండల అధ్యక్షులు లక్కోయి మాధవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కిల్లో నాగరాజు, వార్డు సభ్యులు త్రినాథ్,దామోదర్, మాదల పంచాయతీ వార్డు మెంబర్ మరియు ఏఎంసీ డైరెక్టర్ గంగ, మండల పార్టీ మహిళ ప్రెసిడెంట్ జ్యోతి,గంగావతి,రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు అప్పలరాజు, డేవిడ్, ఆనంద్, కామేష్,తదితరులు పాల్గొన్నారు.

## కోటనందూరు మండల పరిషత్ అకస్మాత్తుగా తనిఖీ.....

సీఈవో లక్ష్మణరావు.



అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు మండల పరిషత్ కార్యాలయమును ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి సీఈవో వివివిఎస్ లక్ష్మణరావు గురువారం అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీకి లో భాగంగా కార్యాలయ రికార్డులను పరిశీలించారు. రికార్డుల పరిశీలనలో భాగంగా కొన్ని సూచనలు సలహాలు ఇచ్చుట జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటనారాయణ, ఈవోపీఆర్డీ జయరాం ఏవో చిన్న రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మోడీతోనే దేశ సర్వతో ముఖాభివృద్ధి

కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

బిజెపిలో కార్యకర్తలదే హవా

హామీలు ఖచ్చితంగా అమలు చేస్తున్న మోడీ ప్రభుత్వం

జి ఎస్ టి తగ్గింపుతో

పేదలకు మేలు



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం) : మోడీ ప్రభుత్వంలోనే దేశ సర్వతోముఖభివృద్ధి సాధ్యమని, హామీలు ఖచ్చితంగా అమలుచేసే పార్టీ బిజెపి యేనని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం కిరాణా మర్చంట్ హాల్లో గురువారం ఏర్పాటుచేసిన.బిజెపి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశానికి బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి ఈతకోట తాతాజీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని హామీలను తక్షణమే అమలు చేస్తుందన్నారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఢిల్లీ ఎర్రకోట నుంచి ప్రధాన నరేంద్ర మోడీ చేసిన ప్రసంగంలో త్వరలో ప్రజలకు దీపావళి కానుక ఇవ్వనున్నట్టు ప్రకటించారని, ఆ మేరకు జి.ఎస్.టిలో మార్పులు చేసి పన్ను రేట్లు గణనీయంగా తగ్గించి సామాన్య పేద ప్రజలకు ప్రయోజనం చేకూర్చడం హర్షణీయమన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గురించి నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. తద్వారా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలి అన్నారు. కొత్తవారిని చేర్చుకోవడం ద్వారా సమన్వయంతో పార్టీ బలాన్ని విస్తృతం చేయాలని నాయకులు కార్యకర్తలకు సూచించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా బిజెపి నూతన అధ్యక్షులు టివిఎన్ మాధవ్ చేపట్టిన 'సారథ్యం' జిల్లా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అందుకు అనుగుణంగా గ్రామ గ్రామాల నుంచి కార్యకర్తలు అభిమానులను భీమవరం తీసుకురావాలన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పేదలకు వరాలు ప్రకటించారన్నారు. జీఎస్టీ పన్ను రేట్లు తగ్గించడం ద్వారా నిత్యవసర వస్తువులు ఔషధాలు వ్యవసాయ పరికరాలు వంటి ధరలు తగ్గుతాయని పేర్కొన్నారు. దీనివల్ల పేద ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే నాయకులు కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. త్వరలో భీమవరంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సారధ్యం లో జరగనున్న కార్యక్రమం విజయవంతం చేసేందుకు అందరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి మాట్లాడుతూ దేశం కోసం సామాన్య పేద ప్రజల కోసం నిరంతరం పాటుపడేది కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్నారు. దేశానికి ప్రజలకు మేలు చేసే బిజెపి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు త్వరలో భీమవరంలో జరుగునున్న సారధ్యం కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు కార్యకర్తలుఉప్పెనలా తరలి రావాలని కోరారు. జిల్లా అభివృద్ధికి కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్ళపూడి రేణుక మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వం లో దేశం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధిస్తుందన్నారు. బిజెపి చరిత్రలో పశ్చిమగోదావరి జిల్లా ఒక గొప్ప మైలురాయని అభివర్ణించారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం బిజెపికి బలం బలంగా ఉన్న ప్రాంతం అన్నారు. పార్టీ తరపున 2014- 2018 మధ్యకాలంలో స్వర్గీయ పైడికొండల మాణిక్యాల రావు మంత్రిగా సేవలందించారని గుర్తు చేశారు. కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి కేవలం 15 నెలల కాలంలో వేల కోట్ల రూపాయలు జిల్లా అభివృద్ధికి నిధులు తెచ్చిన కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ కృషి అభినందనీయమన్నారు. రాజ్యసభ సభ్యులుగా ఉన్న పాక వెంకట సత్యనారాయణ జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు అవుతార న్నారు. ఒక కేంద్రమంత్రి రాజ్యసభ సభ్యులు ఇద్దరు మహిళలు రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడం బిజెపికి మరింత బలమని అన్నారు. బిజెపి జిల్లా పూర్వాధ్యక్షులు నార్నె తాతాజీ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి జిల్లా పట్టుగొమ్మ అన్నారు. రాష్ట్ర నూతన అధ్యక్షులు పివిఆర్ మాధవ్ నాయకత్వంలో చేపట్టిన సారథ్యం కార్యక్రమం అన్ని జిల్లాల్లోనూ దిగ్విజయమైందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ చేపట్టని విధంగాసారధ్యం కార్యక్రమం కొనసాగు తోందని గతంలో సోము వీర్రాజు నాయకత్వంలో చేపట్టిన ప్రజాపోరు కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందని చెప్పారు. నర్సాపురం పార్లమెంట్ ఇన్చార్జి పేరిచర్ల సుభాష్ రాజు, జాతీయ కౌన్సిల్ సభ్యులు కర్రి ప్రభాకర్ బాలాజీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు ప్రసాద్ ప్రసంగించారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తోట గంగరాజు, తాడేపల్లిగూడెం పట్టణ ఇంచార్జ్ ఆర్.పుల్లాజీ, బిజెపి జిల్లా మీడియా ఇంచార్జ్ నరిసే సోమేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు దువ్వా శ్రీనివాస్, రూరల్ అధ్యక్షులు సమయమంతుల కాశీ, పెంటపాడు మండల అధ్యక్షులు ఇమ్మంది శ్రీనివాస్, శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, పెదపోలు వీర రాఘవులు, పట్టణ పూర్వధ్యక్షులు ముప్పిడి సురేష్ రెడ్డి , జిల్లా నాయకులు కొండపల్లి నగేష్,పడమర విప్పర్రు సొసైటీ అధ్యక్షులు పసుపులేటి అమ్మిరాజు గట్టిం సింధు పాల్గొన్నారు.

# నేడు ఏపీ కేబినెట్ భేటీ.. కీలక అంశాలపై చర్చ




అమరావతి, : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపీ సచివాలయంలో ఇవాళ(గురువారం) కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ భేటీలో సుమారు 30 అంశాల ఎజెండాగా కేబినెట్ చర్చించనుంది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదించే పలు బిల్లులు, చట్ట సవరణలకు ఆమోదం తెలపనుంది మంత్రివర్గం. ఆతిథ్య హోటళ్లకు ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంపై చర్చించి ఓ నిర్ణయం తీసుకోనుంది కేబినెట్. సత్యసాయి, నంద్యాల, కడప, అనంతపురం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో సంప్రదాయేతర ఇంధన వనరుల ప్రాజెక్టుల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది మంత్రివర్గం. ఉమ్మడి కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల్లో గతేడాది వరద ముంపు మరమ్మతులకు గానూ దాదాపు రూ.57.14 కోట్లు మంజూరుకు ఆమోదం తెలపనుంది. ఎస్సీ, ఎస్టీ చట్టంలోని పలు సవరణలను ఆమోదించనుంది. వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై చర్చించనుంది. కుప్పంలో దాదాపు రూ.586 కోట్ల పెట్టుబడితో హిందాల్ పరిశ్రమ ఏర్పాటుపై మంత్రి మండలి ఓ నిర్ణయం తీసుకోనుంది. ఈ పరిశ్రమ ద్వారా దాదాపు 613 మందికి ఉద్యోగ అవకాశాలను ఏపీ ప్రభుత్వం కల్పించనుంది. వాహన పన్ను చట్ట సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. గ్రామీణ తాగునీటి సరఫరా నిర్వహణ, పర్యవేక్షణ పాలసీపై చర్చించనుంది. ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్టంలో పలు సవరణలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. ఏబీ పీఎం జేఏవై- డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ స్కీమ్ హైబ్రిడ్ మోడ్‌లో యూనివర్శియల్ హెల్త్ పాలసీ తయారీ అమలుకు మంత్రిమండలిలో ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నాయి. ఆదోని, మదనపల్లి, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల , పార్వతీపురంలో నూతనంగా పది మెడికల్ కాలేజీలు ఏర్పాటుకు పీపీపీ మోడ్‌లో కేబినెట్ ఆమోదించనుంది. వీటిలో ఆదోని, మార్కాపురం, మదనపల్లి, పులివెందులలో ఫేజ్- 1లో పీపీపీ మోడ్‌లో చేపట్టాలని నిర్ణయం తీసుకోనుంది. మిగిలిన ఆరు మెడికల్ కళాశాలలకు ఫీజిబిలిటీ రిపోర్ట్, డ్రాఫ్ట్ ఆర్‌పీఎఫ్, కనెక్షన్ అగ్రిమెంట్ ఆమోదం తర్వాత టెండర్ కమిటీలో స్వల్ప మార్పులు చేసి ప్రీబిడ్‌కు ఓకే చెప్పనుంది. జనవరి 1, 2025 తర్వాత విద్య, హెల్త్ కేర్ సంస్థల ఏర్పాటుకు అమరావతిలో ఇచ్చిన భూమికి స్టాంప్ డ్యూటీ రీయంబర్స్ చేయాలని మంత్రి మండలి నిర్ణయం తీసుకోనుంది. ఏపీ మున్సిపాలిటీ యాక్ట్ 1965, ఏపీసీఆర్డీఏ యాక్ట్ 2014, ఏపీ మెట్రోపాలిటన్ రీజియన్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్ 2016లను సవరణ చేయడంతోపాటు డ్రాఫ్ట్ ఆర్డినెన్స్ జారీ ద్వారా యూఎల్బీ, యూడీఏ, ఏపీసీఆర్డీఏ రాజధాని ప్రాంతం మినహాయించి అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన భవనాలకు ఫీనలైజేషన్ చేస్తూ రెగ్యూలరైజ్‌కు అవకాశం కల్పించనుంది. ఆగస్టు 28వ తేదీన నిర్వహించిన ఎస్ఐపీబీ సమావేశం నిర్ణయాల్లో భాగంగా మదర్ డెయిరీ ఫ్రూట్ అండ్ వెజిటేబుల్ ప్రైవేట్ లిమిటెడ్, ఏస్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌లకు కేబినెట్ ఆమోదం తెలపనుంది. ఎస్ఐపీబీ సమావేశం నిర్ణయాల్లో భాగంగా స్కైరూట్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు, ప్రాజెక్టులు గ్రౌండింగ్ అయ్యేలా చూసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. ఎస్ఐపీబీ సమావేశం నిర్ణయాల్లో భాగంగా బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్, అధాని విల్మర్ లిమిటెడ్, ధైరోమర్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్, రామ్ సై బయో ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ సర్వరాయ షుగర్స్ లిమిటెడ్, పట్టాడి ఆగ్రోఫుడ్స్‌లకు ఎర్లీ బర్డ్ ప్రోత్సాహం అందజేయడంపై చర్చించనుంది. ఎస్ఐపీబీ సమావేశం నిర్ణయాల్లో భాగంగా అపోలో టైర్స్ లిమిటెడ్ సంస్థ గ్రౌండింగ్‌కు కేబినెట్ ఆమోదం తెలపనుంది. ఎస్ఐపీబీ నిర్ణయాల్లో భాగంగా వరాహ ఆక్వా ఫామ్స్ , అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రపెన్యూర్స్ ఆఫ్ ఇండియా, జె కుమార్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రతిపాదనల ద్వారా పీపీపీ పార్క్ పాలసీని అనుసరించి ప్రైవేటు ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలపనుంది. ఎస్ఐపీబీ నిర్ణయాల్లో భాగంగా పీపీపీ పార్క్ పాలసీని అనుసరించి ప్రైవేట్ మెగా ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటుకు ఇఫ్కో కిషాన్ సెజ్ లిమిటెడ్‌కు మంత్రిమండలి నేడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి.

# కేంద్ర కేబినెట్ సమావేశం..

# 70వేల మందికి ఉపాధి అవకాశాలు..!



ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం కేంద్రమంత్రివర్గం సమావేశమైంది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. దేశంలో కీలకమైన ఖనిజాల రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడానికి రూ. 1,500 కోట్ల ప్రోత్సాహక పథకానికి ఆమోదం తెలిపింది. ఈ పథకం 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి 2030-31 సంవత్సరం వరకు ఆరు సంవత్సరాల కాలానికి వర్తిస్తుంది. ఇది కీలకమైన ఖనిజాల వెలికితీత కోసం బ్యాటరీ వ్యర్థాలు, ఈ-వ్యర్థాలను రీసైకిల్ చేసే సామర్థ్యాన్ని ప్రోత్సహిస్తుంది. కొత్త యూనిట్లలో పెట్టుబడి పెట్టడంతో పాటు ఇప్పటికే ఉన్న యూనిట్ల విస్తరణ, ఆధునీకరణ, వైవిధ్యీకరణకు ఈ పథకం వర్తిస్తుంది. యూనిట్‌కు మొత్తం ప్రోత్సాహకం పెద్ద యూనిట్లకు రూ.50కోట్లు, చిన్న యూనిట్లకు రూ.25 కోట్ల గరిష్ట పరిమితి ఉంటుంది. ఈ పథకం దాదాపు రూ.8,000 కోట్ల పెట్టుబడిని తీసుకువస్తుందని.. దాదాపు ప్రత్యక్షంగా, పరోక్షంగా 70వేల ఉద్యోగాలను తీసుకువస్తాయని భావిస్తున్నారు. ఈ పథకం నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ లో భాగంగా ఉంటుంది. భారత్‌లో ఇలాంటి ఖనిజాల దేశీయ సరఫరా పెంచడం, సరఫరా గొలుసును బలోపేతం చేయడం దీని లక్ష్యం. వీటిని ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలు, ఇతర హైటెక్ పరిశ్రమలలో ఉపయోగిస్తారు. ప్రస్తుతం ఈ ఖనిజాల గనులు సిద్ధంగా ఉండి.. ఉత్పత్తిని ప్రారంభించడానికి చాలా సంవత్సరాలు పడుతుంది. రీసైక్లింగ్ కోసం ఉపయోగించే ముడి పదార్థంలో ఈ-వ్యర్థాలు (ఎలక్ట్రానిక్ వ్యర్థాలు), లిథియం అయాన్ బ్యాటరీ స్క్రాప్, పాత వాహనాల ఉత్ప్రేరక కన్వర్టర్లు, ఇతర స్క్రాప్ ఉంటాయి. ఇది పెద్ద పారిశ్రామికవేత్తల నుంచి చిన్న వ్యవస్థాపకులు, స్టార్టప్‌ల వరకు ప్రయోజనం కలుగుతుంది. మొత్తం రూ.1500 కోట్లలో మూడింట ఒక వంతు చిన్న, కొత్త రీసైక్లర్లకు కేటాయించారు. ఈ పథకం కింద రెండు రకాల సబ్సిడీలు అందుబాటులో ఉంటాయి. మొదటిది కాపెక్స్ సబ్సిడీ, దీని కింద ప్లాంట్, యంత్రాలను ఏర్పాటు చేయడానికి 20శాతం సబ్సిడీ అందుబాటులో ఉంటుంది.సకాలంలో ఉత్పత్తిని ప్రారంభించే వారికి పూర్తి సబ్సిడీ ఇవ్వబడుతుంది. ఆలస్యమైతే తక్కువ సబ్సిడీ ఇస్తారు. రెండోది ఒపెక్స్ సబ్సిడీ. దీని కింద బేస్ ఇయర్ (2025-26) తో పోలిస్తే పెరిగిన అమ్మకాలకు బహుమతులు సైతం ఇస్తారు. 2026-27 నుండి 2030-31 వరకు, మొదటి దశలో 40శాతం సబ్సిడీ.. ఐదవ సంవత్సరం వరకు 60శాతం సబ్సిడీ ఇస్తారు. ఈ పథకం కింద కొన్ని పరిమితులు విధించారు. పెద్ద పరిశ్రమలకు మొత్తం సబ్సిడీ రూ.50కోట్ల వరకు.. చిన్న పరిశ్రమలు, స్టార్టప్‌లకు రూ.25కోట్ల వరకు ఉంటుంది. ఇందులో ఒపెక్స్ సబ్సిడీ పరిమితి వరుసగా రూ.10 కోట్లు.. రూ.5 కోట్లుగా నిర్ణయించారు. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఈ-వ్యర్థాలను ఉత్పత్తి చేసే దేశాలలో ఒకటి. లిథియం, కోబాల్ట్, నికెల్, రాగి వంటి విలువైన ఖనిజాలు పాత మొబైల్స్, ల్యాప్‌టాప్‌లు, బ్యాటరీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఉన్నాయి.

# షాకింగ్ న్యూస్.. టీమిండియాలో ఒకేసారి ఐదుగురు రిటైర్మెంట్.. కారణం ఏంటంటే!

2025లో భారత క్రికెటర్ల రిటైర్మెంట్ సందడి ఆగడం లేదు. ఈ సంవత్సరం వరుసగా చాలా మంది ఆటగాళ్లు క్రికెట్‌కు వీడ్కోలు చెబుతున్నారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్మెంట్ తీసుకున్న తర్వాత, చతేశ్వర్ పుజారా కూడా రిటైర్ అయ్యాడు. ఇక గురువారం, సెప్టెంబర్ 4న, అమిత్ మిశ్రా కూడా అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. భారత క్రికెటర్ల రిటైర్మెంట్ పరంపర 2025లో ఇంకా కొనసాగుతోంది. ఈ ఏడాది చాలా మంది ఆటగాళ్లు క్రికెట్‌కు గుడ్ బై చెప్పారు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయిన తర్వాత, చతేశ్వర్ పుజారా కూడా రిటైర్మెంట్ తీసుకున్నాడు. తాజాగా ఈరోజు సెప్టెంబర్ 4న, అమిత్ మిశ్రా కూడా అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ ఏడాది టీమిండియా నుంచి ఐదుగురు ఆటగాళ్లు అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యారు. రోహిత్, విరాట్ రెండు ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యారు. 2025లో పలువురు భారత క్రికెటర్లు అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. వరుణ్ ఆరోన్, వృద్ధిమాన్ సాహా, చతేశ్వర్ పుజారా తర్వాత, ఇప్పుడు అమిత్ మిశ్రా కూడా టెస్ట్, వన్డే, టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు.వరుణ్ ఆరోన్భారత మాజీ ఫాస్ట్ బౌలర్ వరుణ్ ఆరోన్ జనవరి 10, 2025న అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. వరుణ్ టీమిండియా తరపున చివరి వన్డే మ్యాచ్ నవంబర్, 2014లో ఆడాడు. అదేవిధంగా, చివరిసారిగా నవంబర్, 2015లో భారత టెస్ట్ జట్టులో కనిపించాడు.వృద్ధిమాన్ సాహా భారత వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ వృద్ధిమాన్ సాహా ఫిబ్రవరి 1, 2025న అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ ఆటగాడు భారత్ తరపున చివరి వన్డే మ్యాచ్ నవంబర్, 2014లో ఆడాడు. అదేవిధంగా, డిసెంబర్, 2021లో చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు.రోహిత్ శర్మభారత టెస్ట్, టీ20 జట్ల మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ టీ20 ప్రపంచ కప్ 2024 గెలిచిన తర్వాత టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. అదేవిధంగా, బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ తర్వాత, భారత్ ఇంగ్లాండ్ పర్యటనకు ముందు మే 7న టెస్ట్ క్రికెట్ నుంచి కూడా రిటైర్మెంట్ తీసుకున్నాడు.విరాట్ కోహ్లీభారత స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ కూడా టీ20, టెస్ట్ ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యాడు. కోహ్లీ కూడా టీ20 ప్రపంచ కప్ 2024 తర్వాత టీ20



అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. అదేవిధంగా, రోహిత్ టెస్ట్ రిటైర్మెంట్ తీసుకున్న ఐదు రోజుల తర్వాత, మే 12న టెస్ట్ క్రికెట్ నుంచి కూడా రిటైర్మెంట్ తీసుకున్నాడు.చతేశ్వర్ పుజారాచతేశ్వర్ పుజారా ఆగస్టు 24న అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. పుజారా సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ఈ విషయాన్ని తెలియజేశాడు. పుజారా భారత్ తరపున చివరి వన్డే మ్యాచ్ జూన్, 2014లో ఆడాడు. అదేవిధంగా జూన్, 2023లో ఆస్ట్రేలియాపై చివరి టెస్ట్ మ్యాచ్ ఆడాడు.అమిత్ మిశ్రా భారత బౌలర్ అమిత్ మిశ్రా ఈరోజు సెప్టెంబర్ 4న టెస్ట్, వన్డే, టీ20 అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. అమిత్ మిశ్రా భారత్ తరపున చివరి వన్డే అక్టోబర్, 2016లో.. చివరి టెస్ట్ డిసెంబర్, 2016లో.. చివరి టీ20 అంతర్జాతీయ మ్యాచ్ ఫిబ్రవరి, 2017లో ఆడాడు. టీమిండియా నుంచి చాలా కాలంగా దూరంగా ఉన్న అమిత్ మిశ్రా ఇప్పుడు 2025లో రిటైర్మెంట్ ప్రకటించాడు.

# 3 హ్యాట్రిక్‌లతో రికార్డ్.. కట్‌చేస్తే..
# రిటైర్మెంట్‌తో షాకిచ్చిన టీమిండియా ప్లేయర్..



ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన ఏడో బౌలర్‌గా ఉన్న మిశ్రా, చివరిసారిగా 2024లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున ఆడాడు. 162 మ్యాచ్‌ల్లో 174 వికెట్లతో ఏడో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. లీగ్ చరిత్రలో మూడు హ్యాట్రిక్‌లు తీసిన ఏకైక బౌలర్ మిశ్రా. లెగ్ స్పిన్నర్ అమిత్ మిశ్రా గురువారం అన్ని రకాల క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. అతను 2017లో ఇంగ్లాండ్‌తో తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. 42 ఏళ్ల మిశ్రా 2003లో బంగ్లాదేశ్‌లో జరిగిన వన్డే ముక్కోణపు సిరీస్ సందర్భంగా అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. మిశ్రా భారత జట్టు తరపున 22 టెస్టులు, 36 వన్డేలు, 10 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్‌లో మూడు హ్యాట్రిక్‌లు తీసిన ఏకైక బౌలర్‌గా నిలిచాడు. ఇవి కూడా చదవండి 13 బంతుల్లో బీభత్సం.. 538 స్ట్రైక్‌రేట్‌తో చరిత్ర చూడని ఊచకోత25 సంవత్సరాలు ఎంతో చిరస్మరణీయమైనవి..ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్‌లో తన రిటైర్మెంట్ ప్రకటనను పోస్ట్ చేశాడు. సోషల్ మీడియా పోస్ట్‌లో "క్రికెట్‌లో నా ఈ 25 సంవత్సరాలు చిరస్మరణీయమైనవి. ఈ సమయంలో నాకు అండగా నిలిచిన బీసీసీఐ, హర్యానా క్రికెట్ అసోసియేషన్, సహాయక సిబ్బంది, నా సహచరులు, నా కుటుంబ సభ్యులకు నేను చాలా కృతజ్ఞుడను" అంటూ చెప్పుకొచ్చాడు."నేను ఎప్పుడు, ఎక్కడ ఆడినా ఈ ప్రయాణాన్ని చిరస్మరణీయంగా మార్చిన అభిమానుల ప్రేమ, మద్దతుకు నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. క్రికెట్ నాకు లెక్కలేనన్ని జ్ఞాపకాలను, అమూల్యమైన పాఠాలను ఇచ్చింది. మైదానంలో గడిపిన ప్రతి క్షణం నా జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకంగా మారింది" అని ఆయన అన్నారు.ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన ఏడో బౌలర్‌గా ఉన్న మిశ్రా, చివరిసారిగా 2024లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున ఆడాడు. 162 మ్యాచ్‌ల్లో 174 వికెట్లతో ఏడో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. లీగ్ చరిత్రలో మూడు హ్యాట్రిక్‌లు తీసిన ఏకైక బౌలర్ మిశ్రా. ఐపీఎల్‌లో వివిధ జట్లకు ఆడుతూ అతను మూడు హ్యాట్రిక్‌లు సాధించాడు. 2008లో ఢిల్లీ డేర్‌డెవిల్స్, 2011లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ మరియు 2013లో సన్‌రైజర్స్ హైదరాబాద్.

# ఆసియా కప్ ముందు బీసీసీఐ సంచలన నిర్ణయం.. రూ.400 కోట్లకు పైగా సంపాదించే ప్లాన్

బీసీసీఐ, డ్రీమ్ 11 మధ్య ఉన్న స్పాన్సర్‌షిప్ ఒప్పందం ఇప్పుడు రద్దు అయింది. ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన క్రికెట్ బోర్డు ఇప్పుడు కొత్త స్పాన్సర్ కోసం చూస్తోంది. టీమిండియా ఆసియా కప్‌లో స్పాన్సర్ లేకుండానే ఆడవచ్చు. కానీ, ఈలోపు బీసీసీఐ ఒక పెద్ద నిర్ణయం తీసుకుంది. బీసీసీఐ టీమిండియాను స్పాన్సర్ చేయడానికి బేస్ ధరను పెంచింది. బీసీసీఐ, డ్రీమ్11 మధ్య ఒప్పందం ముగిసింది. ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన క్రికెట్ బోర్డు అయిన బీసీసీఐ కొత్త స్పాన్సర్ కోసం చూస్తోంది. నివేదికల ప్రకారం.. ఆసియా కప్‌లో టీమిండియా స్పాన్సర్ లేకుండానే బరిలోకి దిగనుంది. అయితే, ఈ సమయంలో బీసీసీఐ ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. టీమిండియాను స్పాన్సర్ చేయడానికి కనీస ధరను పెంచింది. ఇప్పుడు టీమిండియాకు స్పాన్సర్ కావాలనుకునే ఏ కంపెనీ అయినా, ప్రతి ద్వైపాక్షిక సిరీస్ మ్యాచ్‌కు రూ.3.5 కోట్లు చెల్లించాలి. అదే ఐసీసీ, ఆసియా కప్ టోర్నమెంట్ల మ్యాచ్‌లకు ఈ మొత్తం రూ.1.5 కోట్లు ఉంటుంది.డ్రీమ్11 ఎంత ఇచ్చేది?బీసీసీఐ, డ్రీమ్11 మధ్య ఒప్పందం 2026 వరకు ఉంది. ఈ ఒప్పందం ప్రకారం, డ్రీమ్11 ద్వైపాక్షిక మ్యాచ్‌లకు రూ.3.17 కోట్లు, టోర్నమెంట్ మ్యాచ్‌లకు రూ.1.12 కోట్లు చెల్లించేది. ఇప్పుడు బీసీసీఐ ఈ మొత్తాలను దాదాపు రూ.30 నుంచి 40 లక్షలు పెంచింది. ఈ కొత్త మొత్తం మార్కెట్ రేట్ల కంటే ఎక్కువ అని తెలుస్తోంది. ద్వైపాక్షిక మ్యాచ్‌లకు బీసీసీఐ ఎక్కువ డబ్బు తీసుకుంటుంది. ఎందుకంటే ఈ మ్యాచ్‌లలో కంపెనీ పేరు ఆటగాళ్ల జెర్సీ ఛాతీ భాగంలో ఉంటుంది. అయితే ఐసీసీ, ఆసియా కప్ వంటి ఈవెంట్లలో ఇది సాధ్యం కాదు. ఈ టోర్నమెంట్‌లలో స్పాన్సర్ పేరు ఆటగాళ్ల స్లీవ్‌లపై మాత్రమే ఉంటుంది.రూ.400 కోట్లకు పైగా ఆదాయం..బీసీసీఐ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల రూ.400 కోట్లకు పైగా ఆదాయం లభించే అవకాశం ఉంది. బీసీసీఐ రాబోయే మూడు సంవత్సరాలకు స్పాన్సర్‌షిప్ కోసం చూస్తోంది. ఈ కాలంలో మొత్తం 130 మ్యాచ్‌లు ఉంటాయి. వీటిలో టీ20 ప్రపంచ కప్ 2026, వన్డే ప్రపంచ కప్ 2027 కూడా ఉన్నాయి. ఈ 130 మ్యాచ్‌ల



నుంచి బోర్డుకు మొత్తం రూ.400 కోట్లకు పైగా ఆదాయం రావచ్చు.కొత్త స్పాన్సర్ ఎప్పుడు వస్తుంది? బీసీసీఐ టైటిల్ స్పాన్సర్ కోసం బిడ్‌లను సెప్టెంబర్ 16న ఆహ్వానించింది. దీని అర్థం సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభమయ్యే ఆసియా కప్‌లో టీమిండియా స్పాన్సర్ లేకుండానే ఆడుతుంది. బీసీసీఐ ఇటీవల స్పాన్సర్‌షిప్ కోసం కంపెనీల నుంచి దరఖాస్తులను కోరింది. ఇందులో గేమింగ్, బెట్టింగ్, క్రిప్టోకరెన్సీ, పొగాకు కంపెనీలపై స్పష్టంగా నిషేధం విధించింది. దీనికి తోడు, ప్రస్తుతం స్పాన్సర్‌షిప్ ఒప్పందాలు ఉన్న స్పోర్ట్స్‌వేర్ బ్రాండ్లు, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్-ఫైనాన్స్ కంపెనీలు కూడా దరఖాస్తు చేసుకోలేవు.

# క్రికెట్ హిస్టరీలో ఫస్ట్ టైం..
# 17 ఏళ్లకే వరల్డ్ కప్ ఛాన్స్.. అవాక్కవుతున్న జనాలు



మహిళల వన్డే ప్రపంచ కప్ 2025 భారతదేశం, శ్రీలంకలో సెప్టెంబర్ 30 నుండి ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్ కోసం దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టు బుధవారం తమ జట్టును ప్రకటించింది. ఈ జట్టులో 17 ఏళ్ల వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ కరాబో మేసోకు చోటు లభించింది.మహిళల వన్డే ప్రపంచ కప్ 2025 భారత్, శ్రీలంకలో సెప్టెంబర్ 30 నుండి ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్ కోసం దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టు బుధవారం తమ జట్టును ప్రకటించింది. ఈ జట్టులో 17 ఏళ్ల వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ కరాబో మేసోకు చోటు లభించింది. ప్రపంచ కప్ వంటి పెద్ద ఈవెంట్‌లో 17 ఏళ్ల కరాబో మేసోకు అవకాశం ఇవ్వడం, ఆమెపై సౌతాఫ్రికా క్రికెట్ బోర్డుకు ఉన్న నమ్మకాన్ని చూపిస్తుంది. మేసో ఈ సంవత్సరం మార్చిలో శ్రీలంకపై టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌తో సీనియర్ జట్టులో అడుగుపెట్టింది. ఆమె సౌతాఫ్రికా తరపున ఇప్పటివరకు రెండు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్‌లు ఆడింది. గతంలో 2023, 2025లో రెండు అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్‌లలో కూడా పాల్గొంది.మాజీ కెప్టెన్‌కు నిరాశలారా వోల్వార్ట్ కెప్టెన్సీలో ప్రపంచ కప్ కోసం సౌతాఫ్రికా 15 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. ఈ జట్టులో ఇటీవల రిటైర్మెంట్ నుంచి తిరిగి వచ్చిన మాజీ కెప్టెన్ డాన్ వాన్ నీకెర్క్‌కు చోటు దక్కలేదు. గాయం కారణంగా అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్న నీకెర్క్, ప్రపంచ కప్‌లో ఆడాలనే ఆశతోనే మళ్లీ తిరిగి వచ్చింది. కానీ, ఆమెకు నిరాశ ఎదురైంది. జట్టులో సునే లుస్, మరిజాన్ క్యాప్, నాన్‌కులులేకో మ్లాబా, క్లో ట్రయాన్, తాజ్మిన్ బ్రిట్స్ వంటి కీలక ఆటగాళ్లు ఉన్నారు.జట్టు బలం, బాధ్యతలుకెప్టెన్ లారా వోల్వార్ట్, తాజ్మిన్ బ్రిట్స్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తారు. దక్షిణాఫ్రికాకు మిడిల్, లోయర్ ఆర్డర్‌లో మరిజాన్ క్యాప్, సునే లుస్, నాండూమిసో షంగాసే, నదీన్ డి క్లార్క్, క్లో ట్రయాన్, అన్నేరీ డెర్క్‌సెన్, అన్నేకే బాష్ వంటి ఆల్‌రౌండర్లు ఉన్నారు. సీనియర్లు అయిన సైనలో జఫ్తా, యువ కరాబో మేసోతో కలిసి వికెట్ కీపింగ్ బాధ్యతలను పంచుకుంటారు. బౌలింగ్‌లో, లెఫ్ట్ హ్యాండ్ స్పిన్నర్ మ్లాబా స్పిన్ దాడికి నాయకత్వం వహిస్తారు. మసాబాటా క్లాస్, తుమి సెక్ఖుఖునే ఫాస్ట్ బౌలింగ్ విభాగాన్ని పంచుకుంటారు. క్యాప్, ట్రయాన్, డి క్లార్క్ బౌలింగ్‌ను మరింత బలోపేతం చేస్తారు.ప్రపంచ కప్ సెప్టెంబర్ 30న ప్రారంభమై, నవంబర్ 2న ఫైనల్ మ్యాచ్‌తో ముగుస్తుంది. సౌతాఫ్రికా క్రికెట్ జట్టు తమ మొదటి మ్యాచ్‌ను గువాహటిలో ఇంగ్లాండ్‌తో ఆడుతుంది.సౌతాఫ్రికా జట్టు (15 మంది సభ్యులు)లారా వోల్వార్ట్ (కెప్టెన్), అయబొంగా ఖాకా, క్లో ట్రయాన్, నదీన్ డి క్లార్క్, మరిజాన్ క్యాప్, తాజ్మిన్ బ్రిట్స్, సైనలో జఫ్తా, నాన్‌కులులేకో మ్లాబా, అన్నేరీ డెర్క్‌సెన్, అన్నేకే బాష్, మసాబాటా క్లాస్, సునే లుస్, కరాబో మేసో, తుమి సెక్ఖుఖునే, నాండూమిసో షంగాసే.

# అరువు తెచ్చుకున్న బ్యాట్‌తో సెంచరీ.. కట్‌చేస్తే..
# మోడల్ సూసైడ్ కేసులో విచారణ.. ఆ టీమిండియా క్రికెటర్ ఎవరంటే?

భారత టీ20ఐ జట్టులో ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా బరిలోకి దిగుతోన్న అభిషేక్ శర్మ అరువు తెచ్చుకున్న బ్యాట్‌తో సెంచరీ సాధించాడు. ఈ ఆటగాడు 7 మ్యాచ్‌ల్లో 1200 పరుగులు చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఇప్పుడు అభిషేక్ శర్మ ఆసియా కప్‌లో తన బ్యాట్ పవర్ చూపించేందుకు ఆసక్తిగా ఉన్నాడు. తన రెండవ టీ20ఐ మ్యాచ్‌లో సెంచరీ సాధించిన టీం ఇండియా ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మకు 25 ఏళ్లు నిండాయి. జులై 2024లో జింబాబ్వేతో జరిగిన తన రెండవ మ్యాచ్‌లో అతను సెంచరీ చేశాడు. ఈ సమయంలో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే అతను అరువు తెచ్చుకున్న బ్యాట్‌తో ఈ సెంచరీ సాధించాడు. ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ ఇప్పటివరకు టీ20ఐలో రెండు సెంచరీలు సాధించాడు. దీనికి ముందు కూడా, ఈ ఆటగాడు చాలా అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. అతను కేవలం 7 మ్యాచ్‌ల్లో 1200 కంటే ఎక్కువ పరుగులు చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అతని గురించి ఐదు కీలక విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..తన స్నేహితుడి బ్యాట్‌తో సెంచరీ..అభిషేక్ శర్మ జులై 2024లో జింబాబ్వేతో జరిగిన మ్యాచ్ ద్వారా తన అంతర్జాతీయ కెరీర్‌ను ప్రారంభించాడు. మొదటి మ్యాచ్‌లో ఖాతా కూడా తెరవలేకపోయాడు. కానీ, రెండవ మ్యాచ్‌లో అద్భుతాలు చేశాడు. తన స్నేహితుడు శుభ్‌మాన్ గిల్ బ్యాట్‌తో అద్భుతమైన సెంచరీ సాధించాడు.అభిషేక్ శర్మ కేవలం 47 బంతుల్లో 8 సిక్సర్లు, 7 ఫోర్లతో 100 పరుగులు చేశాడు. శుభ్‌మాన్ గిల్ అభిషేక్ బాల్య స్నేహితుడు. జింబాబ్వేపై అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడటానికి ముందే అభిషేక్ గొప్ప పని చేశాడు. అభిషేక్ శర్మ పుట్టినరోజు సెప్టెంబర్ 4, ఈ సందర్భంగా బీసీసీఐ అతనికి శుభాకాంక్షలు తెలిపింది.విజయ్ మెర్జెంట్ ట్రోఫీలో అద్భుతాలు..అభిషేక్ శర్మ అండర్-16 జట్టులో అద్భుతంగా రాణించాడు. 2015-16లో విజయ్ మెర్జెంట్ ట్రోఫీలో, అభిషేక్ 7 మ్యాచ్‌ల్లో 1200 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతను టోర్నమెంట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అతను 57 వికెట్లు కూడా పడగొట్టాడు. దీని కారణంగా, అతనికి రాజ్ సింగ్ దుంగార్పూర్ అవార్డు లభించింది.తండ్రి మొదటి కోచ్..టీం ఇండియా ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ అయిన ఈ వ్యక్తి మూడున్నర సంవత్సరాల వయసులోనే క్రికెట్ ఆడటం ప్రారంభించాడు. అతని తండ్రి రాజ్ కుమార్ శర్మ అమృత్‌సర్‌లోని స్థానిక క్రికెట్ మైదానంలో అతనికి శిక్షణ ఇచ్చాడు. అతని తండ్రి అండర్-22 నార్త్ జోన్ స్థాయి వరకు ఆడాడు. అతను ప్రారంభంలో అభిషేక్‌కు శిక్షణ ఇచ్చాడు. అతని కెరీర్‌ను రూపొందించడంలో కీలక పాత్ర పోషించాడు. క్రికెట్ ప్రపంచంలో వేగంగా పేరు సంపాదించిన అభిషేక్ కూడా ఒక వివాదంలో చిక్కుకున్నాడు.వివాదంలో



చిక్కుకున్న అభిషేక్ శర్మ..2024 సంవత్సరంలో, సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడిన ఈ ఆటగాడు ఒక వివాదంలో చిక్కుకున్నాడు. మోడల్ తానియా సింగ్ ఆత్మహత్యకు సంబంధించి అభిషేక్‌ను సూరత్ పోలీసులు విచారణ కోసం పిలిచారు. అభిషేక్ తానియా మరణానికి ముందు చాలా నెలలు ఆమెతో పరిచయం కలిగి ఉన్నాడు. అయితే, అభిషేక్ త్వరలోనే ఈ వివాదం నుంచి బయటపడ్డాడు.ఈ విషయంలో అభిషేక్ ముందంజలో..టీం ఇండియా ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ తన పేరు మీద ఇలాంటి రికార్డులు చాలా ఉన్నాయి. వీటిని ఇప్పటివరకు ఎవరూ బద్దలు కొట్టలేకపోయారు. అతను ఐపీఎల్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేశాడు. ఐపీఎల్ 2025లో, పంజాబ్ కింగ్స్‌పై కేవలం 55 బంతుల్లో 14 ఫోర్లు, 10 సిక్సర్లతో 141 పరుగులు చేశాడు. ఇది ఇప్పటివరకు ఐపీఎల్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు.దీంతో పాటు, అతను టీ20ఐలో భారతదేశం తరపున అత్యధిక వ్యక్తిగత స్కోరును కూడా చేశాడు. అభిషేక్ ఫిబ్రవరి 2025లో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 135 పరుగులు చేశాడు. 2024 సంవత్సరంలో అత్యధిక సిక్సర్లు కొట్టిన తొలి భారతీయుడు అభిషేక్. అతను 42 సిక్సర్లు కొట్టాడు. ఇది కాకుండా, అతను ఇప్పటివరకు టీ20లో 7 సెంచరీలు చేశాడు.

# ఐపీఎల్ ఫ్యాన్స్‌కు బిగ్ షాక్.. టికెట్లపై భారీగా పెరిగిన జీఎస్టీ..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ సమయంలో మ్యాచ్ చూడటానికి స్టేడియానికి వెళ్లడం ఖరీదైనదిగా మారింది. ఇప్పుడు %ఐపీఎల్% టిక్కెట్లపై 40 శాతం జీఎస్టీ విధించనున్నారు. కేంద్ర ప్రభుత్వం నిన్న ప్రకటించిన కొత్త జీఎస్టీ ప్రకారం ఈ మార్పులు చోటు చేసుకున్నాయి. దీని కారణంగా, అభిమానులపై మరింత భారం పడనుంది.: కొత్త వస్తు సేవల పన్ను (%+జూ%) రేట్లు ఇప్పుడు క్రికెట్‌పై కూడా ప్రభావం చూపనున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద లీగ్ అయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (%ఐపీఎల్%) టిక్కెట్లు ఖరీదైనవి కానున్నాయి. దీని కారణంగా, అభిమానులు మ్యాచ్ చూడటానికి స్టేడియానికి వెళ్లాలని అనుకుంటే, వారి జేబులపై మరింత భారం పడేలా ఉంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన సెప్టెంబర్ 3న న్యూఢిల్లీలో జరిగిన %+జూ% కౌన్సిల్ సమావేశంలో, %ఐపీఎల్% టిక్కెట్లపై %+జూ% పెంచాలని నిర్ణయించారు. ఇందులో 12 శాతం పెరుగుదల ఉంది. దీని ప్రభావం %ఐపీఎల్% 2026 సమయంలో చూడొచ్చు.టిక్కెట్లపై భారీగా జీఎస్టీ..జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో, ఐపీఎల్ టిక్కెట్లపై 40 శాతం జీఎస్టీ విధించాలని నిర్ణయించారు. గతంలో ఇది 28 శాతం ఉండేది. దీని కారణంగా, ఐపీఎల్ టిక్కెట్లు మరింత ఖరీదైనవి కావొచ్చు. ఇది టికెట్ అభిమానుల జేబులపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. మ్యాచ్ చూడటానికి స్టేడియానికి వెళితే, టికెట్ కొనడానికి ఎక్కువ చెల్లించాల్సి ఉంటుంది.గతంలో, రూ.1000 విలువైన ఐపీఎల్ టిక్కెట్లపై 28% జీఎస్టీ విధించారు. దీంతో టికెట్ మొత్తం రూ.1280 అయింది. ఇప్పుడు కొత్త రేటు ప్రకారం, ఈ టికెట్ ధర రూ.1400 అవుతుంది. అంటే, అభిమానులు



రూ.120 ఎక్కువగా చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా, రూ.500 టికెట్‌పై, ఇప్పుడు రూ.640కి బదులుగా రూ.700 చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు, రూ.2000 టికెట్‌పై అభిమానులు రూ.2560కి బదులుగా రూ.2800 చెల్లించాల్సి ఉంటుంది. దీని ప్రభావం ఐపీఎల్ 2026 సమయంలో స్టేడియంలో కనిపిస్తుంది.ఐపీఎల్ టిక్కెట్ల ధర పెరిగితే, స్టేడియంలో అభిమానుల సంఖ్య తగ్గే అవకాశం ఉంది. ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో, పెద్ద సంఖ్యలో అభిమానులు మ్యాచ్‌ను ఆస్వాదించడానికి స్టేడియానికి వెళతారు. కానీ, ఇప్పుడు వారి సంఖ్య తగ్గవచ్చు. ఇది ఐపీఎల్ ప్రజాదరణను ప్రభావితం చేయవచ్చు. మరోవైపు, గుర్తింపు పొందిన క్రీడా కార్యక్రమాలపై జీఎస్టీ విధించలేదు.గుర్తింపు పొందిన క్రీడా కార్యక్రమానికి టికెట్ ధర రూ. 500 అయితే, దానిపై జీఎస్టీ ఉండదు. అంతకంటే ఎక్కువ ధర ఉన్న టిక్కెట్లపై 18 శాతం జీఎస్టీ ఉంటుంది. దీంతో పాటు, బెట్టింగ్, జూదం, లాటరీ, గుర్రపు పందెం, ఆన్‌లైన్ మనీ గేమింగ్ వంటి కార్యకలాపాలపై 40 శాతం జీఎస్టీ విధించాలని కూడా జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించింది.

## భావోద్వేగభరితమైన, గర్వించదగ్గ క్షణం..
## భారత యువ శక్తిని ప్రపంచానికి చాటి చెబుతాః మహాఆర్యమన్ సింధియా

మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ కమాండ్ ఇప్పుడు ఒక నవయువకుడి చేతికి దక్కింది. కేవలం 29 సంవత్సరాల వయసులోనే మహాఆర్యమన్ సింధియా దాని అతి పిన్న వయస్కుడైన అధ్యక్షుడయ్యాడు. ఆయన గ్వాలియర్ రాజకుటుంబానికి చెందిన మహాఆర్యమన్ సింధియా. ఆయన తండ్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు.మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ కమాండ్ ఇప్పుడు ఒక నవయువకుడి చేతికి దక్కింది. కేవలం 29 సంవత్సరాల వయసులోనే మహాఆర్యమన్ సింధియా దాని అతి పిన్న వయస్కుడైన అధ్యక్షుడయ్యాడు. ఆయన గ్వాలియర్ రాజకుటుంబానికి చెందిన మహాఆర్యమన్ సింధియా. ఆయన తండ్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. తాత మాధవరావు సింధియా కూడా గతంలో అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు.అధ్యక్షుడిగా ఎన్నికైన మహాఆర్యమన్ సింధియా మాట్లాడుతూ, ఇది చాలా భావోద్వేగభరితమైన, గర్వించదగ్గ క్షణం అన్నారు. ఒక ముఖ్యమైన బాధ్యతను స్వీకరించినందున మాత్రమే కాదు, ఈ పాత్ర బలమైన వారసత్వాన్ని కొనసాగిస్తున్నందుకు కూడా అన్నారు. తాత మాధవరావు సింధియా ఈ పదవిని నిర్వహించారు. యువతలో ప్రతిభను గుర్తించడంలో, క్రీడా స్ఫూర్తి పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారు. క్రికెట్ పరిపాలనకు వృత్తి నైపుణ్యం, నిర్మాణాత్మక ప్రక్రియలను తీసుకురావడం ద్వారా తండ్రి జ్యోతిరాదిత్య సింధియా దానిని మరింత ముందుకు తీసుకెళ్లారు. వారి ఆశీస్సులతో వారు నిర్మించిన క్రీడా ప్రపంచానికి విలువను

# సినిమా చిత్రం



## ‘అర్జున్ చక్రవర్తి’ మూవీ రివ్యూ

**నటీనటులు: విజయ్ రామరాజు- సిజా జోస్- దయానంద్ రెడ్డి- అజయ్- అజయ్ ఘోష్- దుర్గేష్ తదితరులు**
**సంగీతం: విఘ్నేష్ భాస్కరన్**
**ఛాయాగ్రహణం: జగదీష్ చీకటి**
**నిర్మాత: శ్రీని గుబ్బాల**
**రచన-దర్శకత్వం: విక్రాంత్ రుద్ర**

హృద్యమైన ట్రైలర్ తో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన చిత్రం.. అర్జున్ చక్రవర్తి. విజయ రామరాజు ప్రధాన పాత్రలో విక్రాంత్ రుద్ర రూపొందించిన ఈ పీరియడ్ స్పోర్ట్స్ డ్రామా.. ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి.

కథ:

అర్జున్ చక్రవర్తి (విజయ రామరాజు) ఒక అనాథ. చెత్త ఏరుకుని బతుకుతున్న అతణ్ని రంగయ్య (దయానంద్ రెడ్డి) అనే మాజీ కబడ్డీ క్రీడాకారుడు చేరదీస్తాడు. అతడి స్ఫూర్తితో తాను కూడా కబడ్డీ క్రీడాకారుడు కావాలని ఆ ఆటలోకి అడుగుపెట్టిన విజయ రామరాజు అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతాడు. దేశానికి అనేక గొప్ప విజయాలు అందిస్తాడు. కానీ అంతా బాగుంది అనుకున్న సమయంలో పరిస్థితులు ఎదురుతిరగడం.. నా అనుకున్న వాళ్లందరూ దూరం కావడంతో అర్జున్ జీవితం మీద ఆశ కోల్పోయి.. తాగుడుకు బానిస అవుతాడు. మరి అర్జున్ జీవితంలో మళ్లీ మార్పు ఏమైనా వచ్చిందా.. చివరికి తన కథ ఏ కంచికి చేరింది అన్నది మిగతా కథ.

కథనం-విశ్లేషణ:

కొన్ని సినిమాల ట్రైలర్లు చూడగానే ఈ కథ ఎలా మొదలవుతుంది.. అందులో ఎలాంటి మలుపులు వస్తాయి.. చివరికి ఎలా ముగుస్తుంది అన్నది క్లియర్ గా అర్థం అయిపోతుంది. అలా ముందే కథ పూర్తిగా అర్థమయ్యేలా ట్రైలర్లో చూపించేశాక.. ప్రేక్షకులను రెండు రెండున్నర గంటలు కుదురుగా కూర్చోబెట్టాలంటే కథనంలో మ్యాజిక్ ఉండాలి. తెలిసిన సన్నివేశాలనే ఎంతో ఆసక్తి రేకెత్తించేలా ప్రెజెంట్ చేయాలి. ప్రేక్షకులు ఊహించనిది.. కొత్తగా ఇంకేదో చూపించాలి. కానీ ‘అర్జున్ చక్రవర్తి’ అలా ఆశ్చర్యపరచలేక పోయింది. ట్రైలర్ చూసి మనం ఏం ఊహిస్తామో అదే ఉంటుంది సినిమాలో. కానీ ప్రతి సన్నివేశం సిన్సియర్ గా తీసినట్లు అనిపిస్తుంది. ఆర్టిస్టులు.. సాంకేతిక నిపుణులు ఎంతో మనసు పెట్టి పని చేశారని ప్రతి సన్నివేశం చాటుతూనే ఉంటుంది. ఐతే డ్రామా పండితే రొటీన్ అయినా బండి నడిచిపోతుంది. కానీ అక్కడే అర్జున్ చక్రవర్తి తడబడ్డాడు. డీవియేషన్లు లేకుండా.. కమర్షియల్ లెక్కలు వేసుకోకుండా.. సిన్సియర్ గా ఓ కథను చెప్పే ప్రయత్నం జరిగినా.. ఎమోషన్ వర్కవుట్ అయినా.. హీరో సహా ప్రధాన తారాగణం పెర్ఫామెన్సులు బాగున్నా.. స్లో నరేషన్ ‘అర్జున్ చక్రవర్తి’కి బలహీనతగా మారింది.

“చేతిలో ఆయుధంతో, శత్రు సైన్యంతో చేసేదే యుద్ధం కాదు. ఖాళీ చేతులతో కాలే కడుపుతో చేసేదే యుద్ధం”.. “కన్నీళ్లకు రాలిపోయే జీవితం కాదు తనది”.. ‘నువ్వు మోస్తున్నది బరువును కాదు.. నీ గెలుపుని”.. “మనిషికి పుట్టే ప్రేమ మనిషి కంటే గొప్పది కాదు”.. “అవకాశం నిన్ను బలవంతుడిని చేస్తుంది. అవసరం నిన్ను బలహీనుడిని చేస్తుంది”.. ఈ సంభాషణల్ని ఒకసారి పరిశీలిస్తే.. చాలా డెప్త్ కనిపిస్తుంది. ఇలాంటి లోతైన సంభాషణలు రాయాలంటే అందుకు తగ్గ సందర్భం కుదరాలి. సన్నివేశంలో అంత ఎమోషన్ ఉండాలి. కానీ ‘అర్జున్ చక్రవర్తి’లో డైలాగుల్లో ఉన్నంత బలం సన్నివేశాల్లో కనిపించదు. ఆర్టిస్టుల పెర్ఫామెన్స్ బాగున్నా.. వారి నోటి నుంచి మంచి మంచి డైలాగులు వస్తున్నా.. ఇంకోవైపు నేపథ్య సంగీతంతో ఫీల్ పెంచే ప్రయత్నం జరుగుతున్నా.. సన్నివేశాలు మామూలుగా సాగిపోవడంతో ఓవరాల్ ఫీల్ తగ్గుతుంది. స్పోర్ట్స్ డ్రామాల్లో చాలావరకు కథలు ఒకేలా ఉంటాయి. ఉత్థాన పతనాలను చూపిస్తూనే కథల్ని నడిపిస్తారు. చివర్లో ఒక హైతో సినిమాకు ముగింపు ఇచ్చే ప్రయత్నం చేస్తారు. ఎమోషన్ వర్కవుట్ అయితే ఆ కథ పండినట్లే. అర్జున్ చక్రవర్తిలో ఒక మోస్తరుగా ఎమోషన్ పండినా.. అది కడుపు నిండే స్థాయిలో లేదు. స్పోర్ట్స్ డ్రామాల్లో ఆటకు సంబంధించిన సన్నివేశాలను రసవత్తరంగా చూపించడమే అత్యంత కీలకం. ఈ అవకాశాన్ని దర్శకుడు మరింత బాగా ఉపయోగించుకోవాల్సింది. కబడ్డీ సీన్లు ఒక మోస్తరుగా అనిపిస్తాయి తప్ప రోమాలు నిక్కబొడుచుకునేలా లేవు. అందులో డ్రామాను మరింత రక్తి కట్టించాల్సింది.

అయితే ప్రథమార్థంతో పోలిస్తే ద్వితీయార్థంలో అర్జున్ చక్రవర్తి మెరుగ్గా అనిపిస్తుంది. నటీనటుల పెర్ఫామెన్స్ వల్ల.. ఎమోషన్లు వర్కవుట్ కావడం వల్ల ‘అర్జున్ చక్రవర్తి’ చివరికి ఓకే అనిపిస్తుంది. పతాక సన్నివేశాలు పర్వాలేదనిపిస్తాయి. హీరో పడ్డ కష్టం.. మేకర్స్ పెట్టిన సిన్సియర్ ఎఫర్ట్ వల్ల ‘అర్జున్ చక్రవర్తి’ని మంచి ప్రయత్నంగా చెప్పొచ్చు కానీ.. కొంచెం నెమ్మదిగా సాగే ఈ సినిమా చూడ్డానికి కాస్త ఓపిక కావాలి.

నటీనటులు:

అర్జున్ చక్రవర్తి పాత్ర కోసం విజయరామరాజు ఎంతో కష్టపడ్డ విషయం తెరపై కనిపిస్తుంది. రకరకాల అవతారాల్లో కనిపించాల్సిన పాత్ర కావడంతో.. అందుకు తగ్గట్లుగా బరువు తగ్గడం.. పెరగడంతో పాటు అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుడిగా కనిపించడం కోసం అతను ఎంత శ్రమించాడో అర్థమవుతుంది. విజయ రామరాజు నటన కూడా సిన్సియర్ గా సాగింది. కథానాయిక సిజా జోస్ పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. తన లుక్ పాత్రకు సరిపోయినా.. ఆ క్యారెక్టర్ పరిధి బాగా తగ్గిపోయింది. తన పాత్రకు కథలో అనుకున్నంత ప్రాధాన్యం కనిపించదు. చూపులతో కొంత నటించడానికి ప్రయత్నించినా సిజా పెద్దగా చేయడానికేమీ లేకపోయింది. దయానంద్ రెడ్డి కీలక పాత్రలో రాణించాడు. హీరో తర్వాత ఎక్కువ ఇంపాక్ట్ చూపించింది అతనే. కోచ్ పాత్రలో అజయ్.. హీరో ఫ్రెండు క్యారెక్టర్లో దుర్గేష్ ఆకట్టుకున్నారు. నెగెటివ్ క్యారెక్టర్లో అజయ్ ఘోష్ తనకు అలవాటైన రీతిలో నటించాడు.

సాంకేతిక వర్గం:

‘అర్జున్ చక్రవర్తి’లో సాంకేతిక విభాగాలు మంచి ఔట్ పుట్ ఇచ్చాయి. మూణ్నాలుగు దశాబ్దాల కిందటి వాతావరణాన్ని జగదీష్ చీకటి తన విజువల్స్ తో బాగా చూపించాడు. కబడ్డీ విజువల్స్ ను కూడా బాగా క్యాప్చర్ చేశాడు. విఘ్నేష్ భాస్కరన్ తన నేపథ్య సంగీతంతో సన్నివేశాలను ఎలివేట్ చేయడానికి గట్టిగా కృషి చేశాడు. కొన్ని కీలక సన్నివేశాల్లో ఆర్ఆర్ ఉద్వేగానికి గురి చేస్తుంది. కానీ కొన్ని చోట్ల డోస్ ఎక్కువైపోయినట్లు అనిపిస్తుంది. పాటలు పర్వాలేదు. చిన్న సినిమా అయినా.. నిర్మాణ విలువలు బాగున్నాయి. రైటర్ కమ్ డైరెక్టర్ విక్రాంత్ రుద్ర ఒక మంచి కథను సిన్సియర్ గానే చెప్పే ప్రయత్నం చేశాడు. తన డైలాగులు సినిమాకు పెద్ద ప్లస్. కానీ తన నరేషన్ మరీ స్లో. తెలిసిన సన్నివేశాలనే హృద్యంగా తీయడానికి ప్రయత్నించాడు కానీ.. చాలా చోట్ల నాటకీయత ఎక్కువైపోయింది.

చివరగా: అర్జున్ చక్రవర్తి.. సోసో స్పోర్ట్స్ డ్రామా

రేటింగ్ - 2.5/5




## విశ్వంభర రిలీజ్ నెలాఖరుకా?




విశ్వంభర రిలీజ్ నెలాఖరుకా? ‘విశ్వంభర’ రిలీజ్ విషయంలో ఇంకా క్లారిటీ లేని సంగతి తెలిసిందే. సంక్రాంతికి రిలీజ్ ప్రకటించిన సినిమా ఇప్పటి వరకూ మరో రిలీజ్ తేదిని ప్రకటించకపోడంతో? రిలీజ్ ఎప్పుడు అనే ఒత్తిడి మేకర్స్ మీద మొదలైంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు డిలే కారణంగా రిలీజ్ వాయిదా పడుతుందనే విషయం వెలుగులోకి వచ్చినా? ఆ పనులు ఎంతకీ ముగింపు వచ్చినట్లు కనిపించలేదు. సంక్రాతి గడిచి ఐదు నెలలవుతుంది. అప్పటి నుంచి పెండింగ్ షూట్ తో పాటు పోస్ట్ ప్రొడక్షన్ కూడా జరుగుతుంది. నేటికి కూడా పోస్ట్ ప్రొడక్షన్ ఎంత వరకూ పూర్తయిందన్నది క్లారిటీ లేదు. దీంతో రిలీజ్ తేదీపై ఆసక్తి సన్నగిల్లుతుంది. జూన్..జూలై ..ఆగస్టు అంటూ ప్రచారం జరుగుతుంది . మరోవైపు దసరా సందర్భంగా అక్టోబర్ లో రిలీజ్ అవుతుందనే ప్రచారం కూడా జరుగుతోంది. ఈ నేపథ్యంలో రిలీజ్ తేదిపై స్పష్టత వచ్చేదెప్పుడు? అంటే ఈ నెలఖరుకల్లా మేకర్స్ క్లారిటీ ఇచ్చే అవకాశం ఉందని చిత్ర వర్గాల నుంచి లీకైంది. %ూశ్రీంశీ =ఝు‌ం% - సందీప్‌రెడ్డి వంగకు ఈ యాటిట్యూడ్ ఉండాల్సిందే? ఏ నెలలో రిలీజ్ చేస్తారన్నది తేదీతో సహా ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి చెప్పే అవకాశం ఉందంటున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఓకొలిక్కి వచ్చాయంటున్నారు. మరి ఇందులో నిజమెంత? అన్నది మేకర్స్ ధృవీకరించాల్సి ఉంది. మరోవైపు చిరంజీవి కొత్త సినిమా పనుల్లో బిజీ అవ్వడానికి రెడీ అవుతున్నారు. అనీల్ రావిపూడి దర్శకత్వం వహించనున్న 157వ సినిమా కోసం మెగాస్టార్ ఎంతో ఎగ్జైట్ మెంట్ తో సెట్స్ లో కాలు పెట్టడానికి రెడీ అవుతున్నారు. చాలా కాలం తర్వాత చిరంజీవి నటించబోతున్న కామెడీ ఎంటర్ టైనర్ కావడంతో బాస్ అంత ఎగ్జైట్ మెంట్ తో ఉన్నారు. ఈ నేపథ్యంలో ‘విశ్వంభర’కు సంబంధించి అన్ని పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆయనా సిద్దంగా ఉన్నారు. రిలీజ్ తేదీని పట్టి ప్రచారం పనులను ప్లాన్ చేసుకోవాల్సి ఉంటుంది.

## 40 ఏజ్‌లోను ఇషా గుప్తా స్టన్నింగ్ లుక్



అందాల ప్రదర్శన అనేది ఒక కళ.. అందం ఎంత ఉన్నా అందంగా ప్రదర్శించడం తెలియాలి! ఈ విషయంలో ఇషా గుప్తా ఇతర భామల కంటే, నాలుగు ఆకులు ఎక్కువే తింది. నేటితరం కథానాయికల నుంచి పోటీ ఎంత ఉన్నా కానీ, ఇండస్ట్రీలో తనదైన ప్రత్యేకతను నిలుపుకునేందుకు ఇషాజీ ఈ ఏజ్ లోను ఎంతగా పాకులాడుతుందో తన ఇన్ స్టా చూస్తే ఎవరైనా చెప్పగలరు. ఫ్యాషన్ ఇండస్ట్రీ దేవతగా పాపులరైన ఇషా గుప్తా అందాల పోటీల జడ్జిగాను గౌరవాన్ని అందుకున్నారు. భారతదేశంలో ప్రతిభావంతులైన మోడల్స్ ని తయారు చేయడంలోను తనకు అపారమైన



అనుభవం ఉంది. అందుకే సినీపరిశ్రమలోను ఇషా గుప్తాకు ఉన్న గుర్తింపు అంతా ఇంతా కాదు. అయితే కొంతకాలంగా నటనా కెరీర్ పరంగా ఇషా గుప్తా స్పీడ్ తగ్గింది. చాలా రేర్ గా మాత్రమే తెరపై కనిపిస్తున్నారు. అయినా తన అభిమానులను నిరాశపరచకుండా, వరుస ఫోటోషూట్లను సోషల్ మీడియాల్లో షేర్ చేస్తున్నారు. ఇషా గుప్తా షేర్ చేసిన తాజా ఫోటోషూట్ ఇంటర్నెట్ లో ట్రెండింగ్‌గా మారింది. అంతగా ప్రత్యేకత ఏం ఉంది? అంటే... ఏజ్ లెస్ బ్యూటీ వయసు 40 బార్డర్ లో ఉన్నా కానీ, తనలో వేడి ఎంతమాత్రం తగ్గలేదని నిరూపిస్తోంది. ఇషా గుప్తా లేటెస్ట్ బోల్డ్ ఫోటోషూట్ తో ఇంటర్నెట్ లో అగ్గి రాజేస్తోంది. బాడీ హగ్గింగ్ ఇన్నర్ ని ధరించిన ఇషా బోలి లుక్ లో చెలరేగిపోయింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోగ్రాఫ్ ని యూత్ అంతర్జాలంలో వైరల్ గా షేర్ చేస్తున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే.. రామ్ చరణ్ సినిమాలో ఒక ఐటమ్ నంబర్ లోను నర్తించి తెలుగు వారికి సుపరిచితమై. కానీ తెలుగులో ఈంది ఈ భామ. కానీ ఇప్పుడు నటిగా అవకాశాలు రాలేదు. హిందీ చిత్రసీమలో హౌస్ ఫుల్ 5 లో నటిస్తోంది.

## బన్నీ కోసం అట్లీ ఐదుగురిని ఫిక్స్ చేస్తున్నాడా?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ - అట్లీ కాంబోలో భారీ పాన్ వరల్డ్ మూవీకి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. అత్యంత భారీ స్థాయిలో హాలీవుడ్ టెక్నీషియన్స్ అండ్ ఆర్టిస్టులతో ఈ భారీ ప్రాజెక్ట్‌ని అత్యంత ప్రతిష్టాత్మకంగా దర్శకుడు అట్లీ తెరపైకి తీసుకొస్తున్నారు. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ ప్రస్తుతం జరుగుతోంది. ఇటీవలే హైదరాబాద్ వచ్చిన అట్లీ ఈ పనులను ప్రారంభించారు. హాలీవుడ్ సూపర్ హీరోల చిత్రాలకు ఏ మాత్రం తీసిపోని స్థాయిలో తెరకెక్కనున్న ఈ సినిమాలో బన్నీ మూడు విభిన్నమైన పాత్రల్లో కనిపించబోతున్నారు. మూడు వేరు వేరు ప్రపంచాల్లో జరిగే కథగా దీన్ని అట్లీ రూపొందిస్తున్నారు. ఈ సినిమా కోసం బన్నీకి జోడీగా పాపులర్ స్టార్స్ నటిస్తారంటూ కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. విజువల్స్ ఎఫెక్ట్స్‌కి పెద్ద పీట వేస్తున్న అట్లీ గ్లామర్ పరంగానూ జాగ్రత్తలు తీసుకుంటున్నాడట. ఇందులో భాగంగానే ఈ మూవీ కోసం ఏకంగా ఐదుగురు క్రేజీ హీరోయిన్‌లని ఫైనల్ చేస్తున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇందులో ముందుగా బాలీవుడ్ క్రేజీ లేడీ దీపికా పదుకునే పేరు వినిపిస్తోంది. దీపికతో పాటు మృణాల్ ఠాకూర్, అనన్య పాండే, జాన్వీ కపూర్, భాగ్యశ్రీ బోర్సేలని కూడా సెలెక్ట్ చేయ బోతున్నాడట. ఈ క్రేజీ కాస్టింగ్‌తో ఈ ప్రాజెక్ట్ హాట్ టాపిక్ కావాలన్నది అట్లీ ఆలోచనగా తెలుస్తోంది. అయితే దీనికి సంబంధించి ఇంత వరకు ఎలాంటి అధికారిక ప్రకటన లేనప్పటికీ ఈ ఐదుగురు ఈ ప్రాజెక్ట్‌లో ఉంటారని మాత్రం ఇన్ సైడ్ టాక్. అయితే దీపిక పదుకునే విషయంలోనే అందరిలో అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి.

ఇటీవల షరతుల కారణంగా సందీప్‌రెడ్డి వంగ ప్రాజెక్ట్ %-%స్పిరిట్%-% నుంచి తప్పుకున్న దీపికని కంట్రోల్ చేయడం అట్లీకి వీలవు తుందా? అని అంతా చర్చించుకుంటున్నారు. అయితే మరి కొంత మంది మాత్రం %-%జవాన్%-%లో దీపికతో కలిసి వర్క్ చేసిన అట్లీకి అది పెద్ద మ్యాటరే కాదని, దీపికని తను కట్రోల్ చేయగలడని అంటు న్నారు. మరి ఈ వార్తల్లో ఉన్న నిజమెంత అన్నది తెలియాలంటే టీమ్ అది కారికంగా స్పందించేంత వరకు వేచి చూడా ల్సిందే.

## నెవ్వర్ బిఫోర్ అనేలా స్టైపాప గ్లామర్



తమిళం, తెలుగు, కన్నడ భాషల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ ఐశ్వర్య మెనన్ సోషల్ మీడియాలో మళ్లీ హాట్ టాపిక్ అవుతోంది. తెల్లటి టాప్, షార్ట్ ప్యాంట్‌లో స్టన్నింగ్ లుక్‌తో పోజులిచ్చిన ఈ లేటెస్ట్ ఫోటోషూట్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. ‘గ్రేస్ ఇన్ ఎవరీ గ్లాన్స్, పీస్ ఇన్ ఎవరీ బ్రీత్’ అనే క్యాప్షన్‌తో షేర్ చేసిన ఈ స్టిల్స్‌కి అభిమానుల నుంచి భారీ రెస్పాన్స్ వస్తోంది. ఐశ్వర్య మెనన్ కెరీర్ విషయానికి వస్తే.. 2012లో తమిళ సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసిన ఆమె తరువాత కేవలం గ్లామర్‌కు పరిమితం కాకుండా, ప్రామాణికమైన పాత్రలతోనూ మెప్పిస్తోంది. కన్నడ తెలుగులో నటించి ఆకట్టుకుంది. తెలుగులో ఆమధ్య స్పై, భజే వాయు వేగం వంటి సినిమాలలో మంచి పాత్రలు చేసింది. అయితే ఆమెకు భారీ మార్కెట్ ఉండకపోయినా, తన సొగసుతో, హావభావాలతో యువతలో మంచి క్రేజ్ సంపాదించుకుంది. తాజాగా షేర్ చేసిన ఫోటోల్లో ఆమె చూపించిన స్టైలింగ్, హేర్‌స్టైల్, ఎక్స్‌ప్రెషన్స్ అన్నీ పర్‌ఫెక్ట్‌గా ఉండటమే కాకుండా, యూత్‌ను విపరీతంగా ఆకట్టు కుంటు న్నాయి. తెల్లటి కాస్ట్యూమ్‌లో ఆమె చూపించిన క్యాషువల్ యెట్ గ్లామరస్ లుక్‌కి వావ్ అంటున్నారు నెటిజన్లు. నేచురల్ లైటింగ్‌లో తీసిన ఈ ఫోటోలు ఐశ్వర్య మెనన్ అందాన్ని మరో లెవెల్‌లో చూపిస్తున్నాయనడం అతిశయోక్తి కాదు. ప్రస్తుతం ఆమె తమిళ, తెలుగు చిత్రాలతో పాటు ఓ వెబ్ సిరీస్ ప్రాజెక్ట్‌లోనూ బిజీగా ఉంది. కొంతకాలంగా సరైన హిట్ లేక పోయినా.. సోషల్ మీడియా పాపులారిటీతో మళ్లీ అవకాశాలు అందుకుంటోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె పోస్ట్ చేసిన ప్రతి ఫోటోకి వేల సంఖ్యలో లైక్స్, కామెంట్లు రావడం గమనించదగ్గ విషయం. ఐశ్వర్య మెనన్ కెరీర్ పుంజుకోవడం కోసం మంచి స్క్రిప్ట్ కోసం ఎదురుచూస్తోంది. ఇక ఫ్యాషన్, ఫొటోషూట్‌లతో యూత్‌ను కట్టిపడేస్తోంది.